1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
బుధవారం | 26 మార్చి 2025 | www.navatelangana.com

ఆశా వర్కర్ల అరెస్టులను ఖండించిన సీపీఐ(ఎం)



నవతెలంగాణ-సంగారెడ్డి

హైదరాబాద్‌లో శాంతియుతంగా ధర్నా చేస్తున్న ఆశా వర్కర్లపై రాష్ట్ర ప్రభుత్వం దౌర్జన్యంగా వ్యవహరించి ఎక్కడికక్కడ అక్రమంగా నిర్బంధించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు సీపీఐ(ఎం) కార్యదర్శి గొల్లపల్లి జయరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలైన ఆశా వర్కర్లను హింసించి, వారిని అరెస్టు చేయడం అత్యంత అన్యాయమ న్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఆశా వర్కర్లకు కనీస వేతనం అమలు చేస్తామని హామీ ఇచ్చిందని, కానీ ఇప్పుడు ఆ హామీని అమలు చేయకుండా, తమ హక్కుల కోసం శాంతియుతంగా ఆందోళన చేస్తున్న వారిని అక్రమంగా అరెస్టు చేయడం దారుణమని విమర్శించారు.ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని, ఆశా వర్కర్లకు తక్షణమే కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. నిర్బంధాలతో పోరాటాలను అణచివే యలేరని, కార్మికులు, కర్షకులు, రైతు కూలీలు, ఉద్యోగస్తుల సమస్యలపై పోరాడేందుకు సీపీఐ(ఎం) ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు.

ఎన్పీఆర్డీ మహిళా విభాగం రాష్ట్ర కన్వీనర్‌గా సాయమ్మ



నవతెలంగాణ- జోగిపేట, సంగారెడ్డి

వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్పీఆర్డీ) మహిళా విభాగం రాష్ట్ర కన్వీనర్‌గా సంగారెడ్డి జిల్లా అందోల్ మండలం కంసాన్పల్లి గ్రామానికి చెందిన సి.సాయమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇటీవల మహిళా వికలాంగుల రాష్ట్ర సదస్సు హైదరాబాదులో నిర్వహించారు. ఈ సదస్సుకు 15 జిల్లాల నుంచి 100 మంది మహిళా వికలాంగులు హాజరయ్యారు. రాష్ట్రంలో మహిళా వికలాంగుల సమస్యలను చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించారు. మహిళా వికలాంగుల సమస్యలపై దశలవారీగా రాష్ట్ర వ్యాప్త ఉద్యమాలు నిర్వహించాలని, మహిళా వికలాంగులపై వేధింపులు, అత్యాచారాలు అరికట్టాలని, సకలాంగుల మహిళలతో సమానంగా మహిళా వికలాంగులకు అవకాశాలు కల్పించాలని, ఇందిరా మహిళా శక్తి పథకంలో 5శాతం కేటాయించాలని సదస్సు తీర్మానం చేసింది. ఈ సదస్సులో ఎన్పీఆర్డీ మహిళా విభాగం రాష్ట్ర కమిటీ 27మందితో ఏకగ్రీవంగా ఎన్నికయ్యింది. రాష్ట్ర కో కన్వీనర్‌గా పటాన్‌చెరువుకు చెందిన జయలక్ష్మి, రాష్ట్ర కమిటీ సభ్యురాలుగా మేరీలు ఎన్నికయ్యారు.

ఎండిపోయిన పంటలకు ఎకరానికి రూ.50 వేల నష్ట పరిహారం ఇవ్వాలి



- వడగల్లవానతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి.
- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు డిమాండ్

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

ఖరీఫ్ సీజన్లో పంటలకు నీరు అందక ఎండి పోయాయని, దీనితో రైతాంగం దిక్కు తోచని స్థితిలో ఆవేదనలో ఉన్నారని వెంటనే ఎండిపోయిన పంటలకు ఎకరానికి రూ. 50 వేల నష్ట పరిహారం ఇవ్వాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఎం జిల్లా కమిటీ సమావేశం జిల్లా కార్యాలయం కార్మిక కర్షక భవన్‌లో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కాముని గోపాలస్వామి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన చుక్క రాములు మాట్లాడుతూ ప్రభుత్వం జిల్లాలో రిజర్వాయర్లు చుట్టూ ఉన్నాయని వాటిని నీటితో నింపి పంట పొలాలకు నీరు అందించడంలో ముందు చూపు లేకుండా వ్యవహించి వైఫల్యం చెందిందన్నారు. దీనివల్ల రైతాంగం పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం ఎండిన ప్రతి ఎకరానికి రూ. 50 వేల నష్ట పరిహారం ఇవ్వాలనీ డిమాండ్ చేశారు. దీనితో పాటు ఇటీవల కురిసిన గాలి వాన, వడగళ్ల వాన వల్ల కూడా పంటలు నష్టపోయాయన్నారు. వాటిని కూడ సర్వే చేసి నష్ట పరిహారం ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా రైతాంగానికి అమలు పూర్తి స్థాయిలో అమలు కాలేదని ముప్పై, నలభై శాతం రైతాంగానికి కూడా అమలు కాలేదన్నారు. దీనితో రైతాంగం అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టి పెడితే పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోయి అప్పులపాలయ్యారన్నారు. ప్రభుత్వం వెంటనే రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతాంగాన్ని సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామన్నారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్లబండి శశిధర్, శెట్టిపెల్లి సత్తిరెడ్డి, గొడ్డుబర్ల భాస్కర్, జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో, ఆలేటి యాదగిరి, చొప్పరి రవికుమార్, బందకింది అరుణ్ కుమార్, అమ్ముల బాల నరసయ్య, తిప్పారపు శ్రీనివాస్, జాలిగపు శిరీష తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 27న నిధి ఆప్కే నిఖత్ 2.0

నవతెలంగాణ-పటాన్‌చెరు

భవిష్య నిధి సంస్థ ద్వారా సమస్యల పరిష్కారానికి సంబంధించిన ఫిర్యాదుల్లో భాగంగా ఈనెల 27న నిధి ఆప్కే నిఖత్ 2.0 నిర్వహించనున్నట్లు ప్రాంతీయ భవిష్య నిధి కమిషనర్ విశాల్ అగర్వాల్ ఓ ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని వెల్జన్ హైడ్రాయిర్ లిమిటెడ్, పిరమల్ ఫార్మా లిమిటెడ్, కోహిర్ మండల్, కోహిర్ క్రాస్ రోడ్, దిగ్వాల్, జహీరాబాద్, సింతోకెం లాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్, పాశమైలారంలో ఉదయం 9:30 గంటల నుంచి సాయంత్రం 5:45 గంటల వరకు శిబిరాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. పటాన్ చెరు భవిష్య నిధికి సంబంధించి సమస్యలు ఉన్నవారు పైన పేర్కొన్న 3 కేంద్రాల్లో తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు.

ఉపాధి కూలీ హఠాన్మరణం



నవతెలంగాణ-ఝరాసంగం

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనులను ముగించుకొని ఇంటికి తిరిగి వస్తున్న క్రమంలో ఓ కూలి హఠాన్మరణం చెందింది. ఈ ఘటన కుప్పానగర్ గ్రామ ంలో మంగళవారం జరిగింది. గ్రామస్తులు, అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. సంగారెడ్డి జిల్లా ఝరా సంగం మండలంలోని కుప్పానగర్ గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలీ చాంద్ బీ(60) మంగళవారం ఉదయం ఉపాధి కూలీ పనులకు వెళ్లింది. పనులు ముగించుకొని ఇంటికి తిరిగి వస్తుండగా ఆకస్మాత్తుగా కింద పడి అక్కడికక్కడే మృతి చెందింది. తోటి కూలీలు, ఫీల్డ్ అసిస్టెంట్ వెంటనే ఎంపీడీఓ సుధాకర్‌కు సమాచారం ఇవ్వడంతో ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. కాగా అప్పటికే ఆమె మృతి చెందినట్టు తెలిపారు. ఆమె కుటుంబానికి ప్రభుత్వం నుండి ప్రోత్సాహం అందించేందుకు కృషి చేస్తామన్నారు.

హుడా, ప్రభుత్వ భూముల్లో కమర్షియల్ నిర్మాణాలు



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపాల్టీ పరిధిలోని ప్రభుత్వ, హుడా భూముల్లో జోరుగా కమర్షియల్ నిర్మాణాలు జరుగుతున్నాయని ఐఎన్‌టీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు పి.లక్ష్మారెడ్డి ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హుడా భూములకు సంబంధించి తహసీల్దార్ గానీ, ఆర్డీవో గానీ ఎలాంటి రిజిస్ట్రేషన్ చేయడానికి వీలు లేదన్నారు. 712 చట్టం ప్రకారం వారు రిజిస్ట్రేషన్ చేయడం అనేది బూటకమే కాకుండా చట్ట విరుద్ధమన్నారు. ప్రభుత్వ భూమిలో జీవో 59 ప్రకారం 600 గజాలు, 730 గజాలు, 4,840 గజాలు రిజిస్ట్రేషన్ చేసుకొని పత్రాలను సృష్టించి బహుళ అంతస్తులు కమర్షియల్ నిర్మాణాలు చేప డుతుండడం స్థానికంగా చర్చనీయాంశంగా మారిందన్నారు. రెవెన్యూ అధిక ారులు 59 జీవో ప్రకారం వేల గజాలు బడాబాబులకు రిజిస్ట్రేషన్ ఎలా చేశారో చెప్పాలన్నారు. స్థానికంగా 42, 44 సర్వే నెంబర్లలో కొందరు వ్యక్తులు అక్రమంగా బహుళ నిర్మాణాలను నిర్మించి 59 జీవో కింద రిజిస్ట్రేషన్ చేశారని ఆరోపించారు. భారీ బిల్డింగులను నిర్మించి కమర్షియల్‌గా లబ్ధి పొందాలని ఆలోచనతో ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నార న్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు ఇటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదని ఆరోపించారు. ఈ బహుళ అంతస్తుల నిర్మాణ ాలపై కూడా ఉన్నతాధికారులు, రెవెన్యూ అధికారులు, స్థానిక మున్సిపల్ కమిష నర్ విచారణ జరిపాలని డిమాండ్ చేశారు.

అగ్నివీర్ నియామకాలకు దరఖాస్తులు చేసుకోండి

నవతెలంగాణ-సంగారెడ్డి

ఆర్మీ రిక్రూట్మెంట్ ఆఫీస్ సికింద్రాబాద్ వారు తెలంగాణకు చెందిన అవివాహిత పురుష అభ్యర్థుల నుంచి ఆర్మీ విభాగంలో అగ్నివీర్ సిబ్బంది 2025-2026 నియామక నమోదు ప్రక్రియ చేపట్టారని జిల్లా ఉపాధి కల్పన అధికారి పి.అనిల్ కుమార్ తెలిపారు. ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవడానికి 12 మార్చి 2025 నుండి ఏప్రిల్ 10 వరకు అవకాశం ఉందన్నారు. నమోదు కోసం అధికారిక వెబ్సైట్ www.joinindiaarmy.nic.in చూడాలన్నారు. సంగారెడ్డి జిల్లాకు చెందిన అభ్యర్థులు నమోదు చేసుకోవాలని కోరారు.

డంపింగ్‌యార్డ్‌కు వ్యతిరేకంగా 49వ రోజు సమ్మె



నవతెలంగాణ-గుమ్మడిదల

ప్యారానగర్‌లో ఏర్పాటు చేస్తున్న డంప్‌యార్డ్‌కు వ్యతిరేకంగా చేపట్టిన నిరవధిక నిరసనలు మంగళవారం నాటికి 49వ రోజుకు చేరుకున్నాయి. నల్లవల్లి, కొత్తపల్లి, గుమ్మడిదల గ్రామా ల్లో నిరవధిక సమ్మెలు కొనసా గుతు న్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతుల ఆవేదనను అర్థం చేసుకుని.. వెంటనే డంపింగ్‌యార్డ్‌ను రద్దు చేయాలన్నారు. కాగా డంపింగ్‌యార్డ్ రద్దు చేసే వరకు తమ పోరాటం ఆపబోమని మండల జేఏసీ స్పష్టం చేసింది.

న్యాయవాదిని హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

రంగారెడ్డి జిల్లా కోర్టు అడ్వకేట్ ఇజ్రాయిల్ దారుణ హత్యను తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలంగాణ సోషల్ ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు న్యాయవాది లంటు చంద్రశేఖర్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. న్యాయవాదుల రక్షణ చట్టం తేవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎర్రబాబు హత్య న్యాయవాదుల, న్యాయ వ్యవస్థల పట్ల చేసిన క్రూరమైన చర్యగా పరిగణించారు. ప్రజలకు న్యాయం అందించే న్యాయవాదులపై ఇలాంటి దాడులు జరగడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ఘటన పైన నేర విచారణ జరిపించి, హంతకులను చట్టముందు దోషులుగా నిలబెట్టి కఠినంగా శిక్షించే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

రంజాన్ కిట్ల పంపిణీ



నవతెలంగాణ-సదాశివపేట

మండలంలోని వెల్టూరు గ్రామంలో రంజాన్ పండుగ కిట్లను సొసైటీ చైర్మెన్ రత్నాకర్‌రెడ్డి మంగళ వారం పంపిణీ చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ.. రంజాన్ పండుగ ముస్లింలకు ఎంతో పవిత్రమైనదని. ముస్లింలకు తన వంతు సాయంగా.. సొంత డబ్బులతో రంజాన్ కిట్లను పంపిణీ చేయడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు షబ్బీర్, నైజాం, చోటు బిఆర్ఎస్ నాయకులు సత్యం, రవి, సుందర్, పాండు, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.



పాఠశాల భవనాల మరమ్మతులో జాప్యం

ఇంట్లోనే విద్యార్థులకు బోధన

నవతెలంగాణ-మనూర్

నాగల్గిద్దా మండలం ఇరకపల్లి పంచాయతీ లాస్కర్‌తండాలో ఇంట్లోనే విద్యార్థులకు విద్యాబోధన చేయాల్సిన దుస్థితి నెలకొన్నది. పాఠశాల భవనాలకు మరమ్మతులు జరుగుతున్నాయి. అయితే నాలుగు నెలల నుంచి పనులు పనులు జరగకపోవడంతో.. ఉపాధ్యాయాలు పిల్లలను ఇంట్లో కూర్చో బెట్టి పాఠాలు చెబుతు న్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి.. పాఠశాల భవనానికి మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

భోజనం నాణ్యతగా లేదని విద్యార్థుల ఆందోళన

నవతెలంగాణ-చౌటకూర్

నాణ్యత గల భోజనం పెట్టడం లేదంటూ జేఎన్టీయూ కళాశాల విద్యార్థులు ఆందోళనకు దిగారు. సోమవారం రాత్రి జేఎన్టీయూ ప్రధాన గేటు ముందు విద్యార్థులు బైఠాయి ంచారు. నాణ్యమైన భోజనం అందించడం లేదంటూ మెస్ కాంట్రాక్టర్‌కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. గత కొద్ది నెలలుగా క్యాంపస్‌లో మెస్ కాంట్రాక్టర్ విద్యా ర్థులకు నాణ్యమైన భోజనం అందించడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై పలుమార్లు కళాశాల ప్రిన్సిప ల్‌కు ఫిర్యాదు చేశామన్నారు. ప్రిన్సిపల్ తీరుపై కూడా విద్యా ర్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఫుడ్ క్వాలిటీ లేదని పలుమార్లు ధర్నాలు, నిరసనలు ఆందోళనలు చేపట్టడంతో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కల్పించుకోవడంతో ఫుడ్ సేఫ్టీ ఇన్ఫోర్స్మెంట్ టీం అధికారులు క్యాంపస్‌లోకి వచ్చి తనిఖీ చేసి నోటీసులు కూడా జారీ చేశారు. కానీ ఇక్కడున్న సిబ్బంది తీరు మారకపోవడంతో నామమాత్రం తనిఖీలు చేసి వెళ్లిపోయారే తప్పా తమ సమస్య పరిష్కారం కాలేదంటూ మండిపడ్డారు. నాణ్యమైన భోజనం పెట్టకపోవడంతో ఆ తిండి తినలేక పస్తులు ఉంట ున్నామని, బయట ఉన్న హోటళ్లకు వెళ్లి తినాల్సిన పరిస్థితి ఏర్పడిందని జోగిపేట సీఐ అనిల్ కుమార్, పుల్కల్ ఎస్సై క్రాంతి కుమార్ పాటిల్‌కు తెలిపారు. సరియైన భోజనం లేక చదువుపై దృష్టి పెట్టలేకపోతున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. జోగిపేట సిఐ, పుల్కల్ ఎస్సై ప్రిన్సిపల్ నరసింహతో మాట్లాడి.. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కోరడంతో విద్యార్థులు ధర్నాను నిలిపివేశారు.



ఇఫ్తార్ విందులతో స్నేహభావం పెంపొందుతుంది

జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



నవతెలంగాణ-సంగారెడ్డి

ఇఫ్తార్ విందు సోదరభావం పెంపొందిస్తుందని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. మంగళవారం సంగారెడ్డి కలెక్టరేట్లో టీజీటీఏ, టీజీఆర్ఎస్ఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి కలెక్టర్ క్రాంతి వల్లూరు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. అల్లా దయతో అందరు సుఖశాంతులతో, సహోదర భావంతో మెలగాలని ఆకాంక్షించారు. ఇఫ్తార్ విందుతో ఉద్యోగుల్లో స్నేహభావం పెంపొందుతుంద న్నారు. ఇఫ్తార్‌విందు ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు. అల్లా కృప అన్ని వర్గాల ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీజీటీఏ అధ్యక్షురాలు షేక్ హసీనా, జనరల్ సెక్రటరీ నజీమ్ ఖాన్, టీజీఆర్ఎస్ఏ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు .హేమంత్, కలెక్టరేట్ ఏ.ఓ. పరమేష్, అందోల్ తహసీల్దార్ విష్ణుసాగర్, జిల్లా అధ్యక్షులు మర్రి ప్రదీప్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, మైనారిటీ ఉద్యోగులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచాలి



నవతెలంగాణ-కొండాపూర్

కాంట్రాక్ట్ కార్మికులకు జీఓ పైన వేతనాలు పెంచాలని కోరుతూ స్థానిక యూబీ గోల్కొండ పరిశ్రమ వద్ద సీఐటీ యూ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళ వారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిలు మాట్లాడుతూ.. యూబీ గోల్కొండ పరిశ్రమలో స్థానిక యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. పరిశ్రమలో ఏళ్ల తరబడి పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను అవకాశం ఉన్న మేరకు పర్మినెంట్ చేయాలన్నారు. పరిశ్రమ యాజమా న్యంతో పలు సందర్భాల్లో కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచాలని, క్యాంటీన్‌లో నాణ్యమైన భోజనం పెట్టాలని, యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినా సమస్య పరిష్కారం చేయ డం లేదన్నారు. వెంటనే పరిశ్రమ యాజమాన్యం యూని యన్ నాయకులతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరిం చాలన్నారు. కార్మికులను అన్యాయంగా తొలగించే పని మానుకోవాలని సూచించారు. కార్మికులకు యాజమాన్యం నష్టం చేస్తే కార్మికుల పక్షాన సీఐటీయూ పోరాటాన్ని ఉధృత ం చేస్తామన్నారు. ఉదయం నుంచి పోరాటం చేయడంతో డీసీఎల్ స్పందించి.. పరిశ్రమ యాజమాన్యంతో మాట్లాడి కార్మికులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. దాంతో కార్మి కులు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో సీఐటీ యూ క్లస్టర్ కన్వీనర్ బాబురావు, సిఐటియు నాయకులు రాందాస్, కొండల్ రెడ్డి, పాండు, విష్ణు, కాంట్రాక్టు కార్మికులు శ్రీకాంత్, జయరాజ్, శ్రీకాంత్, గోపాల్, లక్ష్మణ్, తదితర కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

ఓయూ చెస్‌పోటీల్లో సదాశివపేట వాసి ఉత్తమ ప్రతిభ



నవతెలంగాణ-సదాశివపేట

హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించిన చదరంగం (చెస్) నాకౌట్ పోటీల్లో సదాశి వపేట పట్టణానికి చెందిన కిష్టపురం రామరాజుని అత్యు న్నత ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతి గెలిచాడు. ఈ సందర్భంగా ఆయన్ను రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ప్రధాన జడ్జి సుజయ్ పాల్‌అభినందించి బహుమతి ప్రదాన ం చేశారు. అనంతరం జడ్జి సుజయ్ పాల్ మాట్లాడుతూ.. యువత మొబైల్ ఫోన్లు చేత పట్టుకొని అందులోని ఆటల్లో తలదూర్చి విలువైన సమయాన్ని వృథా చేస్తున్నారన్నారు. మొబైల్ మత్తులో పడి విలువైన భవిష్యత్తును ప్రశ్నార్థకంలో పడేసుకుం టున్నారన్నారు. శారీరక ధృఢత్వాన్ని పెంచే ఆట లు, దాంతోపాటు మేధస్సును పెంచే ఆటలను ప్రస్తుత పరిస్థితుల్లో ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతో ఉంద న్నారు. చదరంగం ఆట మేదస్సును పదింతలు పెంచ డంతోపాటు ఏకాగ్రత పై పట్టు సాధించే ఆట అని అన్నారు. ఈ ఆటలను ప్రోత్సహించిన ఉస్మానియా యూనివర్సిటీ, యాజమాన్యాన్ని అభినందించారు.

గీతం ఆర్కిటెక్చర్ విద్యార్థుల విద్యా అధ్యయన పర్యటన

ఆగ్రా, జైపూర్, జైసల్మేర్, జోధ్‌పూర్, ఢిల్లీలను సందర్శించి.. దేశ నిర్మాణ వారసత్వ పరిశీలన



నవతెలంగాణ-పటాన్‌చెరు

గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ మూడో ఏడాది విద్యార్థులు రెండు వారాల పాటు ఉత్తర భారతదేశంలో విద్యా అధ్యయన పర్యటనను చేశారు. హైదరాబాద్, విశాఖ పట్నం ప్రాంగణాల ఆర్కిటెక్చర్ విద్యార్థులు తమ అధ్యాప కులతో కలిసి ఆగ్రా, జైపూర్, జైసల్మేర్, జోధ్ పూర్, ఢిల్లీ వంటి చారిత్రాత్మక నగరాలను పర్యటించి.. భారతదేశ గొప్ప నిర్మాణ వారసత్వాన్ని లోతుగా పరిశీలించారు. ఈ విష యాన్ని ఆర్కిటెక్చర్ స్కూల్ డైరెక్టర్ బందన్ కుమార్ మిశ్రా మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడిం చారు. జాగ్రత్తగా రూపొంది ంచిన ఈ పర్యటన విద్యార్థుల కు మొఘల్ వైభవం నుంచి రాజపుత్ క్లిష్టత, సమకాలీన ఆవిష్కరణల వరకు విభిన్న శ్రేణి నిర్మాణ శైలులను అధ్య యనం చేయడానికి ఒక ప్రత్యేకమైన అవకాశాన్ని అందిం చింది. ఈ పర్యటనలో ముఖ్యమైన అంశం, జైపూర్ లోని అయోజన్ స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ లో విద్యా మార్పిడి. అక్కడి విద్యార్థులతో ఆలోచ నలను రేకెత్తించే చర్చలు, సహ కార అభ్యాసంలో పాల్గొని, అంతర్-సంస్థాగత జ్ఞాన భాగ స్వామ్యాన్ని పెంపొందించుకున్నారు. ఆ తరువాత, జైసల్మేర్ లోని రాజకుమారి రత్నవతి బాలికల పాఠశాల సందర్శన అద్భుతమైన అనుభవాల్లో ఒకటి. ఇది స్థిరమైన నిర్మాణ శైలికి స్ఫూర్తిదాయకమైన ఉదాహరణ. స్థానిక బాలికలను విద్య ద్వారా శక్తివంతం చేయడానికి రూపొందించబడిన ఈ సంస్థ, పర్యావరణ స్పృహతో కూడిన డిజైన్ యొక్క పరివ ర్తన ప్రభావాన్ని చూపడమే గాక, సామాజిక మార్పును నడి పించడంలో వాస్తు శిల్పం పాత్రను విశదీక రిస్తోంది. తరగతి గది అభ్యాసానికి మించి, ఈ అధ్యయన పర్యటన విద్యా ర్థులకు సాంప్రదాయ, ఆధునిక నిర్మాణ పద్ధతులపై సమగ్ర దృక్పథాన్ని అందించింది. సమకాలీన అనువర్తనాలతో చారి త్మక అంతర్దృష్టులను అనుసంధా నించడం ద్వారా, ఈ ప్రయాణం వారి విద్యా కార్యకలాపాలను సుసంపన్నం చేసిం ది. సంస్కృతి, సమాజ ాలపై వాస్తుశిల్పం యొక్క లోతైన ప్రభావం పట్ల వారిలో ఆలోచనలను రేకెత్తించింది. ఈ స్వీయ పరిశీలానుభవం గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ యొక్క ఆచరణాత్మక అభ్యాసం, విశ్వశ్రేణి అవగాహనలపై దాని నిబద్ధతను చాటి చెబుతోంది. జ్ఞాన దృష్టితో భవిష ్యత్తును రూపొందించే, ముందు చూపుతో యోచించే వాస్తుశిల్పులుగా మారడానికి విద్యార్థులను సిద్ధం చేస్తోంది.

పట్టుబడిన ఇసుక నేడు బహిరంగ వేలం



నవతెలంగాణ-కోహెడ

మండలంలోని తంగళ్ళపల్లి గ్రామ శివారులో అక్రమంగా డంపు చేసిన 92 టన్నుల ఇసుకను బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు తహసీల్దార్ సురేఖ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నేడు తహసీల్దార్ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల వారు వేలం పాటలో పాల్గొనవచ్చునని ఆమె తెలిపారు.

పార్లమెంట్ ముట్టడిలో మండల నాయకులు

నవతెలంగాణ-బెజ్జంకి

నిరుద్యోగ సమస్య నియోజ కవర్గాల పునర్విభజన అంశాలపై బీజేపీ ప్రభుత్వ విధానానికి నిరసనగా యువజన కాంగ్రెస్ అధ్వర్యంలో తలపెట్టిన పార్లమెంట్ ముట్టడిలో మండలంలో పలువురు యువజన నాయకులు పాల్గొన్నట్టు మంగళ వారం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శానగొండ శరత్ తెలిపారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు ఉదయబాను చిబ్‌ను టెన్ జనపథ్ వద్ద మర్యాదపూర్వకంగా కలిసినట్టు శరత్ తెలిపారు.


అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెల్లించాలి



నవతెలంగాణ- సదాశివపేట

మూడ్రోజులపాటు కురిసిన అకాల వర్షం, వడగండ్ల వానతో మామిడి, కూరగాయల పంటలు తీవ్రంగా దెబ్బతి న్నాయని.. బాధిత రైతులకు నష్టపరిహారం అందించి ప్రభు త్వం ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి విష్ణు వర్ధన్‌రెడ్డి డిమాండ్ చేశారు. సదాశివపేటలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రెం డు మూడు రోజుల క్రితం సంగారెడ్డి జిల్లాలో గాలి వాన వడ గండ్ల వాన జహీరాబాద్, న్యాల్కల్, ఝరాసంగం, జోగిపేట, సదాశివపేట, కొండాపూర్, ప్రాంతాల్లో బీభత్సం సృష్టిం చిందని దీంతో మొక్కజొన్న పంట తీవ్రంగా నష్టం జరిగిందన్నారు . మామిడి తోటలో తీవ్రంగా మామిడి కాయలు నేలరాలయని దీంతో మామిడి రైతులు తీవ్రంగా నష్టపోయారని వాపోయారు. ఇప్పటివరకు జిల్లాలో పంట నష్టం పై ఇప్పటివరకు జిల్లాలో పంట నష్టంపై హార్టికల్చర్ అధికారులు వ్యవసాయ శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తిన ట్లు వ్యవహరిస్తున్నారని గ్రామాల్లో ఎక్కడ కూడా పంట నష్టం అంచన వేయడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరో పించారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు వ్యవసాయ శాఖ ప్రభుత్వం స్పందించి గ్రామాల్లో పంట నష్టాన్ని అంచనావేసి నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వం వెంటనే పరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో నాయకులు బుజ్జమ్మ, లింగం, తదితరులు పాల్గొన్నారు.

జిన్నారంలోనే పాఠశాల అదనపు గదులు నిర్మించాలి



నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారం లోనే నూతనంగా పాఠశాల అదనపు గదులను నిర్మించాలని వివిధ పార్టీల నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు. ఈ మేరకు మంగళవారం ఎంపీడీవో అరుణ రెడ్డికి వారు వినతిపత్రాన్ని అందజేశారు. గ్రామ శివారులోని 1002 సర్వే నంబర్లో అదనపు గదుల నిర్మాణాన్ని నిలిపివేసి, పాత జెడ్పీహెచ్ఎస్ ప్రాంగణంలోనే నూతన గదులు నిర్మించా లని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నేతలు వంగేటి ప్రతాపరెడ్డి, బండి మహేందర్ గౌడ్, ప్రవీణ్, రాములు, యాదగిరి, రమేష్ బిక్షపతి ,వెంకటేష్, మహేష్, అశోక్ తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వెంకట మురళీకృష్ణ దౌర్జన్యాలు అరికట్టాలి

- పీడి యాక్ట్ నమోదు చేసి కఠినంగా శిక్షించాలి
- పల్లె సంజీవయ్య కుటుంబానికి రక్షణ కల్పించాలి
- కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్



నవతెలంగాణ-పుల్కల్

మండలంలోని గోంగ్లూర్ గ్రామానికి చెందిన సీనియర్ దళితుడు పల్లె సంజీవయ్య అతని కొడుకు క్రాంతి కిరణ్, సోదరుడు బాలయ్య పై దాడులు చేయించి.. హత్యా పయత్నం చేసిన సినీ నిర్మాత మేడికొండ వెంకట మురళీ కృష్ణపై పీడీయాక్ట్ నమోదు చేసి కఠినంగా శిక్షించాలని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమెల మాణిక్ డిమాండ్ చేశారు. గోంగ్లూర్ గ్రామానికి వెళ్లి పల్లె సంజీవయ్యను వారి కుటుంబ సభ్యులను సీపీఐ(ఎం) అందోల్ డివిజన్ కార్య దర్శి విద్యాసాగర్, ఉమ్మడి మండల నాయకులు నాగభూ షణం, కేవీపీఎస్ ఉమ్మడి మండల అధ్యక్షులు రాజు, కార్య దర్శి గంగారాం, జిల్లా సహాయ కార్యదర్శి దాస్‌తో కలిసి మం గళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట ్లాడుతూ.. గ్రామంలోని సర్వే నెంబర్ 794లో పల్లే సంజీ వయ్యకు 6ఎకరాలు భూమి ఉన్నదన్నారు. అందులో ఎకర న్నర భూమిని వేరే వాళ్లకు విక్రయించగా.. ఆ పక్కనే భూమి ఉన్న సినీ నిర్మాత మేడికొండ వెంకట మురళీకృష్ణ దళితుడైన పల్లె సంజీవయ్య భూమిని కాజేయాలని చుశాడన్నారు. సంజీవయ్యను, అతని సోదరుడు బాలయ్యను, కుమారుడు క్రాంతి కిరణ్‌ను కట్టేసి కండ్లల్లో కారం పొడి చల్లి ఆ తర్వాత క్రాంతిని కిడ్నాప్ చేసే ప్రయత్నం చేశారన్నారు. దాడిలో క్రాంతి కిరణ్ తీవ్రంగా గాయపడ్డారన్నారు. గ్రామంలో అనేక మంది రైతుల భూములను లీజుకి తీసుకొని ఒప్పందం ప్రకా రం లీజు ముగిసినా.. తిరిగి భూములు అప్పగించకుండా తనకే ఇవ్వాలని దౌర్జన్యం చేస్తూ అక్రమ రిజిస్ట్రేషన్లు చేసుకో వడం దారుణమ న్నారు. ఇప్పటికే వెంకట మురళీకృష్ణపై దౌర్జన్యాలు, హత్యాయత్నాలు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిక్ కేసులు ఉన్నా కఠినమైన చర్యలు తీసుకోకుండా పోలీసుల నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. గతంలోనే కఠినమైన చర్యలు తీసుకొని ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. ఈ ఘటనకు ప్రధాన కారకుడు సినీ నిర్మాత మేడికొండ వెంకట మురళీకృష్ణ కేసు నుంచి తప్పించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అతనిపై పిడి యాక్ట్ కింద కేసు నమోదు చేసి వేంటనే అరెస్టు చేసి.. కఠిన ంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా అతనిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

న్యాయవాది హత్యను ఖండిస్తూ నిరసన

నవతెలంగాణ-సంగారెడ్డి



హైదరాబాద్ న్యాయవాది ఇజ్రాయిల్ హత్యను ఖండిస్తూ సంగారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో న్యాయవా దులు విధులను బహిష్కరించి మంగళవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడు తూ.. న్యాయవాది ఇజ్రాయిల్‌ని హత్య చేసిన దుండగుడిని వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆ దుండగుల తరఫున న్యాయవాదులు ఎవరూ వాదించొద్దన్నారు. వెంటనే న్యాయవాదుల రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసి యేషన్ ప్రధాన కార్యదర్శి అంబరీష్, కార్యవర్గ సభ్యులు లలిత, వినోద్, న్యాయవాదులు నారాయణ, ఆర్.శ్రీనివాస్, మల్లేష్, అరుణ, బుచ్చయ్య, శ్రీనివాస్, సతీష్ దత్తాత్రేయ సురేందర్, నందు పటేల్, రవికుమార్ సంగారెడ్డి బార్ అసోసియేషన్ న్యాయవాదులు పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-జోగిపేట



172 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను జోగిపేట ఆర్డీఓ పాండు, జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మెన్ ఎం. జగన్మోహన్ రెడ్డి, తహసీల్దార్ విష్ణు సాగర్‌లు అందజేశారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చెక్కులను అందించారు. కళ్యాణ లక్ష్మి 153, షాదీ ముబారక్ 19 మంది లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న ఆర్థిక సాయాన్ని సద్వినియోగం చేసుకోవా లన్నారు.ఈ కార్యక్రమంలో అక్సాని పల్లీ పీఏసీఎస్ చైర్మెన్ నరేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శివ రాజ్, మాజీ సర్పంచులు మధుసూదన్ రెడ్డి, ప్రదీప్ గౌడ్, అశోక్, శివ శంకర్ గౌడ్, రాజేశ్వర్గౌడ్, మాజీ కౌన్సిలర్ హరికృష్ణగౌడ్, మాజీ డైరెక్టర్అశోక్, నాయకులుఅశోక్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

ప్రతానం, గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-కల్హేర్



కల్హేర్ మండలంలోని కృష్ణాపూర్ గ్రామానికి చెందిన చలిగంజి గంగయ్య కూతురి ప్రతానం కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి హాజరై నూతన వధువును ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కల్హేర్ ఇంద్రానగర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఉప్పరి నర్సింలు గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో తాజా మాజీ జడ్పీటీసీ నరసింహారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ నాగనాథ్, సంగన్న ,గ్రామ పార్టీ అధ్యక్షులు రాములు, కిష్టయ్య పండరి, భూమయ్య, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

'రాజీవ్ యువ వికాసం'కు దరఖాస్తు చేసుకోండి



నవతెలంగాణ-సంగారెడ్డి

వెనుకబడిన తరగతులు(ఈబీసి), ఆర్థికంగా బహహీన వర్గాల (ఈడబ్ల్యూఎస్)కు చెందిన నిరుద్యోగ యువతీ యువకులకు స్వయం ఉపాధి కల్పించడానికి రాజీవ్ యువవికాసం పథకాన్ని ప్రభుత్వం వర్తింపజేస్తుంది అని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిజగదీష్ అన్నారు.ఈబీసీ, ఈడబ్లూఎస్ వర్గాలకు చెందిన అర్హులైన వ్యక్తులు http://tgobmms.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా వచ్చే నెల 5తారీఖీలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

సంగారెడ్డిలో రేపు జాబ్‌మేళా

నవతెలంగాణ-సంగారెడ్డి

ఈనెల 27న సంగారెడ్డిలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్టు జిల్లా ఉపాధి అధికారి పి.అనిల్‌కుమార్ తెలిపారు. ప్రొడక్షన్ డిపార్టమెంట్ న్యూలాండ్ ల్యాబొరెటరీస్ లిమిటెడ్ పరిశ్రమలో మొత్తం 100 ఖాళీలకు నియామకాలు చేపడతారన్నారు. ఇందకు బీఎస్సీ కెమిస్ట్రీ, ఇంటర్ విద్యార్హత ఉండాలని.. 18 నుంచి 24 ఏండ్ల మధ్య వయస్సు ఉండాలన్నారు. సెలెక్ట్ అయిన వారికి నెలకు రూ.17,000 వేల వేతనం ఉంటుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 27న ఉదయం 11.00 గంటల నుంచి మధ్యాహ్నం 2.00 గంటల వరకు సంగారెడ్డి బైపాస్ రోడ్డుల పాత వెలుగు ఆఫీసు పక్కన గల జిల్లా ఉపాధి కార్యాలయానికి హాజరుకావాలన్నారు. మరిన్ని వివరాలకు 08455-271010 ను సంప్రదించాలన్నారు.

పీఎంశ్రీ పథకానికి మూడు పాఠశాలల ఎంపిక

నవతెలంగాణ-జిన్నారం

మండలంలో పరిధిలో పీఎంశ్రీ పథకానికి మూడు పాఠశాలలు ఎంపికైనట్లు మూడు పాఠశాలలు ఎంపికైనట్టు మండల విద్యాధికారి టి.కుమారస్వామి తెలిపారు. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెట్ల పోతారం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జిన్నారం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మదారంలు ఎంపికైనట్లు ఆయన చెప్పారు. పిఎంశ్రీ పథకంలో భాగంగా సదరు పాఠశాలల సమగ్రాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఐదేండ్లకు రూ.2 కోట్లు వ్యయం చేయనుంది. పాఠశాలల ఎంపికకు కృషి చేసిన జిల్లా విద్యాశాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

జోగిపేట బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-జోగిపేట



2025-26 సంవత్సరానికిగాను జోగిపేట బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని న్యాయవాదులు మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ ఆదేశాల మేరకు ఎన్నికల అధికారి హరి నారాయణ వర్మ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా చంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సార వెంకటేశంలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాదులకు, బార్ అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. బార్ అసోసియేషన్ అభివృద్ధికి అందరి సహకారంతో ముందుకు వెళ్తామన్నారు. న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

తాగునీటి కోసం బోరు బావి తవ్వకాలు



నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని పోల్కంపల్లి గ్రామంలో తాగునీటి కోసం మార్కెటింగ్ చైర్మన్ మంతూరి సుధాకర్ రెడ్డి బోరుబావి పనులను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. అందులో భాగంగానే రాష్ట్ర వైద్య ఆరోగ్య మంత్రి దామోదర రాజ నర్సింహ ఆదేశాలతో ఈ బోరు బావిని ప్రారంభించినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ఎఈ అంగత్ కుమార్, గ్రామ మాజీ సర్పంచ్ నాగమణి, సంగమేష్ ఖమ్మంపల్లి సంగమేష్,సంగమేష్, రమేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మావినెల్లిలో రైతు నేస్తం



నవతెలంగాణ-మనూర్

నాగలిగిద్ద మండలం మావినెల్లి రైతువేదికలో మంగళవారం రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించారు.పశు గ్రాసం పిజెటీయస్ఏయు మరియు వ్యవసాయ శాఖ సంయుక్తంగా ఈ సమావే శం నిర్వహించారు. వేసవిలో పశు గ్రాసం కొరకు రైతులకు అవగాహన చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సంతోష్ కుమార్, మనోహర్ పటేల్,బస్వరాజ్ పాల్గొన్నారు.

డీవైఎఫ్ఐ పట్టణాధ్యక్ష కార్యదర్శులుగా దుర్గాప్రసాద్, శ్రీనివాస్



నవతెలంగాణ-జహీరాబాద్

డీవైఎఫ్ఐ పట్టణాధ్యక్ష కార్యదర్శులుగా దుర్గాప్రసాద్, శ్రీనివాస్‌లు ఎన్నికయ్యారు. జహీరాబాద్ పట్టణంలోని డీవైఎఫ్ఐ కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో నూతన కమిటీని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మాజీ నాయకులు మహిపాల్ మాట్లాడుతూ.. యువత పెడదారిన పట్టకుండా డీవైఎఫ్ఐ శాసనం కృషి చేయాలన్నారు. సమసమాజ స్థాపన కోసం డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో కృషి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ.. తమపై నమ్మకం నుంచి తమకు ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.త్వరలోనే నూతనకమిటీని సభ్యులను కూడా ప్రకటించనున్నామన్నారు.

ఆలయానికి రంగులు వేయడానికి విరాళం

నవతెలంగాణ-మనూర్



మండలంలోని బోరంచ నల్ల పోచమ్మ ఆలయానికి రంగులు వేయడానికి పలువురు దాతలు విరాళాలను మంగళవారం అందజేశారు.. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2013 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు రూ.10,100, జగద్గిరిగుట్టకు చెందిన నర్సిములు రూ.2000 విరాళం ఇచ్చారు. వారికి పూజారులు సిద్ధయ్య, స్వామి, శేఖర్‌లు పూజలు చేసి ఆశీర్వదించారు.

మావినెల్లిలో ఆధ్యాత్మిక యోగ చింతన



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నాగులగిద్ద మండలం మావినేల్లి గ్రామంలో నిరంజన్ స్వామి ఆధ్యాత్మిక యోగ చింతన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు శివకుమార్ పటేల్, బసవరాజు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

- పదిమంది వైద్యులకు షోకాజ్ నోటీసులు
- విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక

నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డి జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ వల్లూరు క్రాంతి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని బయోమెట్రిక్ హాజరును పరిశీలించారు. సుమారు పదిమంది వైద్యులు క్యాజువల్ లీవులు ఎక్కువగా తీసుకున్నట్టు, రోజువారీ విధులకు గైర్హాజరయినట్టు గుర్తించారు. వారికి షోకాజ్ నోటీసులు జరీ చేయాలని.. ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి సూపరింటెండెంట్ అనుమతి లేకుండా ఎక్కువ రోజులుగా విధులకు హాజరు గాని వైద్యాధికారులను డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ శాఖ కార్యాలయానికి సరెండర్ చేయాలని సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. ఆసుపత్రిలోని అన్ని వార్డులను పరిశీలించారు. సిబ్బంది తప్పకుండా సమయపాలన పాటించాలన్నారు.ఉదయం 9:15 వరకు విధులకు హాజరుకావాలని, ప్రతిరోజు సిబ్బంది, వైద్యుల హాజరును పరిశీలించాలని సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. వైద్యులు, సిబ్బంది తమ విధులు, బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించాలన్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిం చాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆస్పత్రిలో రోగులకు అవసరమైన అన్ని రకాల వసతులు కల్పించాలని సూచించారు. ఆసుపత్రిలో కార్పొరేట్ సామాజిక బాధ్యత(సిఎస్ఆర్) నిధులు ఉపయోగించి నిర్మించే ప్రత్యేక వసతి భవన నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆరోగ్య శాఖ అధికారుల కు ఆదేశించారు. రోగులకు తాగునీటి సమస్య తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం రోగులతో మాట్లాడారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవల వివరాలు ఆరా తీశారు. ఇన్ పేషెంట్‌గా చేరిన వారికి అందిస్తున్న భోజనం, పాలు, బ్రెడ్ ఎలా ఉంది అని అడిగి తెలుసు కున్నారు. రోగులకు నాణ్యమైన పౌష్టిక ఆహారం అందించాలని సిబ్బందికి ఆదేశించారు. అనంతరం ఆసుపత్రిలోని ఫిజియోథెరపీ కేంద్రాన్ని, దంతవైద్య విభాగాన్ని పరిశీలించారు. ఫిజియోథెరపీ కేంద్రంలో అవసరమైన పరికరాలను ఏర్పాటుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశంతో ప్రతీ ఉద్యోగి తన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ అనిల్ కుమార్, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పల్లెల్లో సమస్యలు ఉండొద్దు

- అధికారులకు డీపీఓ ఆదేశం

నవతెలంగాణ-మునిపల్లి



గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్య లేకుండా చూసే బాధ్యత పంచాయతీ కార్యదర్శులపై ఉందని జిల్లా పంచాయతీ కార్యదర్శి సాయిబాబా అన్నారు. మండలంలోని బుదేరా, పెద్దగోపులారం, పోల్కంపల్లి గ్రామాలను మంగళవారం సందర్శించి పారిశుధ్య పనులు, పంచాయతీ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా డిపిఓ మాట్లాడుతూ.. గ్రామాల్లో పారిశుధ్య సమస్యలు ఉండకుండా అధికారులు చూడాలని ఆదేశించారు. అలాగే 100శాతం ఎల్ఆర్ఎస్ పేమెంట్స్ చేయాలన్నారు. ఆయన వెంట ఎంపీడీవో హరి నందన్‌రావు, ఎంపీ ఓ అండాలమ్మ, కార్యదర్శులు నాగలక్ష్మి, అక్తర్, రవి తదితరులున్నారు.

ఉపాధి హామీపై ప్రజావేదిక

నవతెలంగాణ-జిన్నారం



మండల పరిషత్తు కార్యాలయ ప్రాంగణంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులపై మంగళవారం ప్రత్యేకంగా ప్రజావేదిక కార్యక్రమాన్ని అధికార బృందం నిర్వహించారు. 14వ విడత సామాజిక తనిఖీ నేపథ్యంలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను మండల పరిధిలోని 15 గ్రామ పంచాయతీల పరిధిలో 15 గ్రామాల్లో రూ. 85 లక్షల ఖర్చు పనులకు సంబంధించిన అంశాలపై ప్రజా వేదిక తనిఖీ కార్యక్రమాన్ని చేపట్టారు. అంతకుముందు గతంలో గ్రామ పంచాయతీల వారిగా సామాజిక తనిఖీ కార్యక్రమాలు నిర్వహించి సంబంధిత అధికారం బృందాలు ఉన్నతాధికా రులకు నివేదికలు అందజేశారు. ఈ ప్రజా వేదిక కార్యక్రమంలో ప్రిసైడింగ్ అధికారిగా జిల్లా అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి బాలరాజ్ విజిలెన్స్ అధికారి నాగేశ్వర్ రావు, అంబుడ్స్ మన్ భోజిరెడ్డి, జిన్నారం మండల పరిషత్తు అభివృద్ధి అధికారి ఎంపీడీఓ అరుణారెడ్డి, ఏపీఓ రామ్మోహన్, ఈసీ మహేశ్వర్ రెడ్డి, ఉపాధి హామీ సిబ్బంది, మండల పరిధిలోని ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ వైద్యశాలను పరిశీలించిన కాయకల్ప బృందం



నవతెలంగాణ-జహీరాబాద్

స్థానిక కమ్యూనిటీ వైద్యశాలలో రోగులకు అందిస్తున్న సేవలు, వైద్యశాలలో ఉన్న సౌకర్యాలను హస్నాబాద్‌కు చెందిన కాయకల్ప బృందం మంగళవారం పరిశీలన చేసింది. స్థానిక కమ్యూనిటీ వైద్యశాలలోని ఓపి, ఆపరేషన్ థియేటర్, మహిళలకు, మహిళ రోగులకు ఇస్తున్న సేవలు, రికార్డుల నిర్వహణ, వైద్యశాల పారిశుధ్యం గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయా శాఖల పనులను పరిశీలించిన వారు.. సిబ్బందికి గ్రేడ్లను కేటాయించారు. ఈ కార్యక్రమంలో వైద్యశాల సుప్రీంటెడ్ డాక్టర్ శ్రీధర్, ఆర్ఎంవోలు డాక్టర్ కిరణ్మయి, డాక్టర్ మనసా, డాక్టర్ శేషు, డాక్టర్ సంతోష్, డాక్టర్ ప్రతిభ పాటిల్, డాక్టర్ నాగరాజ్ శాంత్రి ఇన్స్పెక్టర్ మహమ్మద్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

రూ.25లక్షలతో సీసీరోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-జహీరాబాద్



మండలంలోని దిడ్గి, గోవిందాపూర్ గ్రామాల్లో జాతీయ ఉపాధి హామీ నిధులు రూ.25 లక్షలతో సీసీరోడ్డు పనులను కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు పి. నరసింహారెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంఆ ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనంతరం గ్రామాల్లో పనులు శరవేగంగా కొనసాగుతు న్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ వైస్ చైర్మెన్ అక్బర్ హుస్సేన్, డిడిగి గ్రామ అధ్యక్షులు సోమశేఖర్, ఏఎంసి డైరెక్టర్ మల్లారెడ్డి, సురేష్, సామెల్, శ్రీనివాస్, దిడిగి పంచాయతీ కార్యదర్శి రమ్య , గోవిందాపూర్ లో నాయకులు జుబేర్ పటేల్, ఇమామ్ పటేల్, గ్రామ అధ్యక్షులు భూమ్ రెడ్డి, అంజన్న, వీరన్న, గోపాల్ ,గౌసోదిన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన పాలన అందించాలని కృషి

- పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి
- అమీన్‌పూర్ కేంద్రంగా నూతన ఎక్సైజ్ పోలీస్ స్టేషన్
- భవనాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-అమీన్‌పూర్



పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రజలకు మెరుగైన పరిపాలన అందించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఇటీవల అమీన్‌పూర్ కేంద్రంగా నూతన ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ మంజూరయిందన్నారు. అమీన్పూర్ మున్సిపాలిటీతో పాటు రామచంద్రాపురం పరిధిలోని డివిజన్లు, మున్సిపాల్టీలు నూతన పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తాయన్నారు. ఈ మేరకు పోలీస్ స్టేషన్ ఏర్పాటు కోసం.. మంగళవారం ఉదయం అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని కిష్టారెడ్డిపేట లో గల పాత గ్రామపంచాయతీ భవనాన్ని వివిధ శాఖల అధికారులు, తాజామాజీ ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. శాఖ అవసరాలకు అనుగుణంగా మార్పులు చేసుకోవాలని సూచించారు. ఏప్రిల్ 1వ తేదీ నుండి కార్యకలాపాలు ప్రారంభమవుతాయన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జడ్పీ టిసి సుధాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ నరసి ంహ గౌడ్, మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, ఎక్సైజ్ సిఐ పరమే శ్వర్‌గౌడ్, సత్యనారాయణ,ఏఈ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

నారింజ నీటి కలుషిత కారకులపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-జహీరాబాద్

నారింజ ప్రాజెక్ట్ నీటిని కలుషితం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ వై.నరోత్తం అన్నారు. నారింజ ప్రాజెక్ట్‌ను సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించి మాట్లాడుతూ.. జహీరాబాద్ నియోజకవర్గంలో అతిపెద్ద సాగు నీటి డ్యాం నారింజ ప్రాజెక్టు అని.. ప్రాజెక్టు నిర్మాణ సమయంలో 3000 ఎకరాల ఆయకట్టును నిర్ధారించారన్నారు. కానీ ప్రభుత్వ అలసత్వం వల్ల కాలువలు బాగా లేనందున ఆయకట్టుకు నిరందడం లేదన్నారు. పైగా నారింజ ప్రాజెక్టును పరిశీలిస్తే అందులో ఉన్న నీరంత రంగు మారి కలుషితమైనట్టు కనిపిస్తున్నదన్నారు. వివిధ పరిశ్రమలు నూనె మిల్లుల నుంచి వస్తున్న వ్యర్థజలాలతో, పురపాలక డ్రైనేజీ వాటరో కలవడం వల్ల ఈ కలుషితం జరుగుతున్నదన్నారు.ఈ నీటిని పశువుల కూడా తాగడం లేదని స్థానిక ప్రజలు చేబుతున్నారు. ఇంత వేసవిలో కూడా ఈ ప్రాజెక్టులో నీరు సమృద్ధిగా ఉన్నదని.. కాబట్టి ప్రాజెక్టులో ఇతర వ్యర్థ జలాలు కలవకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉన్నదన్నారు. తక్షణమే కాలుష్య నియంత్రణ అధికారులు ఆ నీటిని పరిశీలించి నీటి కాలుష్యానికి కారణమైన సంబంధిత వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వేసవి సమయం కాబట్టి.. ప్రాజెక్టులో పూడికతీత చేపట్టి లోతును పెంచి ప్రాజెక్టులో నీటినిల్వను పెంపొందించాలన్నారు.

రాయసముద్రం చెరువు అభివృద్ధికి కృషి చేస్తా

నవతెలంగాణ-రామచంద్రాపురం



రామచంద్రాపురం పట్టణంలోని రాయసముద్రం చెరువును అభివృద్ధి పరిచి సుందరీకరిస్తామని కార్పొరేటర్ పుష్ప నాగేష్ అన్నారు. డిప్యూటీ కమిషనర్ సురేష్‌తో కలిసి మంగళవారం రాయసముద్రం చెరువు ప్రాంతాన్ని కార్పొరేటర్ సందర్శించారు. రామచంద్రారెడ్డి నగర్ కాలనీ నుండి పాత రామచంద్రాపురం వరకు రోడ్డు ఇరువైపులా పేరుకుపోయిన చెత్తాచెదారాన్నిపిచ్చి మొక్కలను జిహెచ్ఎంసి సిబ్బందితో దగ్గర ఉండి మరి శుభ్రం చేయిం చారు. పిచ్చి మొక్కలు, చెత్తాచెదారం మూలంగా స్థానికంగా వాకింగ్ చేసే వారు దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారని తెలిసి.. జిహెచ్ఎంసి అన్ని శాఖల అధికారులతో పర్యటించి చెరువు ప్రాంతాన్ని శుభ్రం చేయించారు. ఎక్కడ పడితే అక్కడ చెరువు ప్రాంతంలో చెత్తాచెదారాన్ని వేస్తున్న వారిపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిప్యూటీ కమిషనర్‌ను కార్పొరేటర్ కోరారు. మన ప్రాంతాన్ని శుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రాయసముద్రం చెరువును త్వరలో సుందరీ కరిస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంవోహెచ్ విజయ్ మోహన్,పవన్, రాంకీ సూపర్వైజర్ విజయభాస్కర్ రెడ్డి, నాయకులు నవీన్‌గౌడ్, వాసుదేవ్, కిరణ్ గౌడ్, రాములు యాదవ్, సంతు, శ్రీను, యాదయ్య,విశ్వనాథం,మోహన్‌రెడ్డితదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే సహించబోం

నవతెలంగాణ-అమీన్‌పూర్



మండల పరిధిలోని ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని అమీన్‌పూర్ ఇంచార్జి డిప్యూటీ తహసీల్దార్ హరిచంద్ర ప్రసాద్ హెచ్చరించారు. అమీన్‌పూర్ మండల పరిధిలోని సుల్తాన్‌పూర్ సర్వే నెంబర్ 30లో అక్రమంగా రోడ్లు నిర్మించి నిర్మాణాలు చేపడుతున్నారనే పిర్యాదులు రావడంతో వెంటనే స్పందించి.. రెవెన్యూ అధికారులు అక్కడికి చేరుకొని జేసిబిలతో అక్రమంగా నిర్మిస్తున్న రోడ్లు, ఇండ్ల నిర్మాణాలను మంగళవారం నేలమట్టం చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి తహసీల్దార్ హరిచంద్ర ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రభుత్వ భూముల్లో ఎవరైనా అక్రమంగా నిర్మాణాలు చేపట్టిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవడానికి వెనుకాడేది లేదన్నారు. అమీన్పూర్ మండల పరిధిలోని ప్రభుత్వ భూములను పరిరక్షిం చడానికి ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కూల్చివేత కార్యక్రమం లో ఆర్ఐ రఘునాథరెడ్డి, శ్రీమాన్ తదితరులు పాల్గొన్నారు.

నాయీ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో చేయూత



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణ పరిధిలోని కింది బజార్‌కు చెందిన మంగలి నాగరాజు ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. అయితే నాగరాజు కుటుంబం దీనస్థితిలో ఉండడంతో సంగారెడ్డి నాయీ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం గౌరవ అధ్యక్షులు దత్తాత్రేయ మాట్లాడుతూ.. సంగారెడ్డి నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కమిటీ ఇటీవలే ఏర్పడిందన్నారు. అయితే పేద కుటుంబంలో దురదృష్టవశాత్తు మరణించిన వారి అంత్యక్రియల ఖర్చులకు రూ.5 వేలను సంఘం తరపున అందిస్తావన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి నాయి బ్రాహ్మణ సేవా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ సాయినాథ్, ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, ముఖ్య సలహాదారులు పెంటయ్య ఉపాధ్యక్షులు రంజోల్ ప్రభు, ఉప కోశాధికారి స్వాగత్ ప్రభు, యూత్ ప్రెసిడెంట్ చరణ్, యూత్ ప్రధాన కార్యదర్శి రాము, ప్రచార కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

ఆశాల అరెస్టులకు నిరసనగా నిరసనలు.. ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-పటాన్‌చెరు, సంగారెడ్డి, జోగిపేట, వట్‌పల్లి, ఝరాసంగం, మునిపల్లి

ఆశా వర్కర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బి.నాగేశ్వరరావు, జిల్లా సహాయ కార్యదర్శి ఎం.యాదగిరి, అందోల్ డివిజన్ కార్యదర్శి డి.విద్యాసాగర్ వేర్వేరు ఘటన ల్లో డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వర్యం లో మంగళ వారం సంగారెడ్డి సుందరయ్య భవన్ నుంచి న్యూబస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి.. రాష్ట్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేశారు. పటాన్‌చెరు పట్టణంలోని శ్రామిక్ భవన్ నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి.. ఇస్నా పూర్‌లో అంబేద్కర్‌చౌక్ ప్రాంతంలో నిరసన చేపట్టారు. అలాగే జోగిపేట పట్టణ కేంద్రంలో, వట్‌పల్లిలో రాస్తారోకో, మానవహారం నిర్వహిం చారు. సంగారెడ్డిలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయా సందర్భాల్లో వారు మాట్లాడుతూ.. చలో హైదరాబాద్ సంద ర్భంగా శాంతియుతంగా ధర్నాకు వెలుతున్న ఆశా వర్కర్లను ముందస్తు అరెస్టు చేయడం.. హైదరాబాద్‌కు వెళ్లిన ఆశా వర్కర్లపై మహిళలు అని చూడకుండా ధర్నాకు పోకుండా అడ్డుకున్న పోలీసుల దాడిని ఖండిస్తున్నామరు. ప్రభుత్వాలు మొండి వైఖరిని వీడి వారికి ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించా లన్నారు. సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్తంగా దశలవారీగా పోరాటాలు నిర్వహించినా స్పందించ లేదన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి సమస్య పరిష్క రించాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఇస్తున్న పారితోషకాలను రూ.18000లకు పెంచి ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలని, పారితోషం లేని అదనపు పనులు ఆశాలతో చేయించకూడదన్నారు. ఆశాలకు పని భారం తగ్గించాలని.. పెండింగ్‌లో ఉన్న కరోనా రిస్క్ అలవెన్స్ బకాయి డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రమాద బీమా, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ప్రసూతి సెలవులు పైన సర్క్యులర్‌ను వెంటనే జారీ చేయాలన్నారు. హెల్త్ కార్డ్స్ ఇవ్వాలని.. ఆశాలకు జాబ్ చార్ట్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాల్లో పటాన్‌చెరులో ఆశా వర్కర్లు హైమావతి, వీరమని, సరిత, స్వప్న, సంతోషి, గీత, విజయ, మాధవి, సంగారెడ్డిలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు, వరలక్ష్మి ఉపాధ్యక్షురాలు, వీరమని ఆశ వర్కర్ల యూనియన్ నాయకురాలు జ్యోతి,ప్రమీల సునీత, సబిత అరుణ, జోగిపేటలో ఆశ వర్కర్లు లక్ష్మి, మానెమ్మ, నిర్మల, సుజాత, అంజమ్మ, నాగమణి, అడివమ్మా, కవిత, మల్లీశ్వరి, వట్‌పల్లిలో గంగామణి, నీరజ, సుమిత్ర, యాదమ్మ, స్వప్న, విజయలక్ష్మి, పార్వతి, మల్లేశ్వరి పాల్గొన్నారు.

ఝరాసంగం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు ఆశా వర్కర్లు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కార్యదర్శి కే.చంద్రన్న మాట్లాడుతూ.. ప్రభుత్వం ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలన్నారు. అందుకు అనుగుణంగా అసెంబ్లీలో చర్చ జరగాలని డిమాండ్ చేశారు.

మునిపల్లి మండలంలో ప్లకార్డులతో ఆశా వర్కర్లు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. ఆశా వర్కర్ల పట్ల ప్రభుత్వ మొండి వైఖరి సరికాదని.. వారికి ఇచ్చిన హామీలన్నింటినీ వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకురాలు సంగీత, పద్మ సునీత, పావని మంజుల, రాణి జరినమ్మ లలిత, రోషమ్మ, పుణ్యమ్మ జయసుధ, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.











గోమారంలో తైబజార్ బహిరంగ వేలం

నవతెలంగాణ-శివ్వంపేట



మండలంలోని గోమారం గ్రామ పంచాయతికి సంబంధించిన వారంతపు సంత, 2025-26 సంవత్సరానికి సంబంధించిన తైబజార్ టెండర్‌ను మంగళవారం బహిరంగ వేలం నిర్వహించారు. గ్రామ ప్రత్యేకాధికారి, ఎంపీడీఓ నాగేశ్వర్ అధ్యక్షతన గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన బహిరంగ వేలం నిర్వహించగా గ్రామానికి చెందిన దొంతి చందర్ గౌడ్ అత్యధిక పాటతో టెండర్ కైవసం చేసుకోన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం, ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రకారం తైబజార్ వసూలు చేయాల్సి ఉంటుందని అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి తిరుపతి రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మాధవరెడ్డి, పంచాయతీ కార్యదర్శి కృష్ణ, మాజీ ఉపసర్పంచ్ కాముని శ్రీనివాస్, వేణుగోపాల్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, నర్సింగ్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు

చక చకా సాగుతున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులు

- హర్షం వ్యక్తం చేస్తున్న తాండ వాసులు

నవతెలంగాణ-నర్సాపూర్



మండల పరిధిలోని ఆద్మాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని బోడ గుట్ట తాండకు ఎస్టీ నిధుల కింద బీటీ రోడ్డు నిర్మాణం కోసం రూ.38.50 లక్షలు మంజూరు కాగా ఈ పనులను దక్కించుకున్న కాంట్రాక్టర్ తిరుమల్ పనులను వేగవంతంగా చేస్తున్నాడు. ఇట్టి నిధులతో సుమారు 649 మీటర్ల వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులు చేయనున్నట్లు కాంట్రాక్టర్ తెలిపారు. ప్రస్తుతం రోడ్డు నిర్మాణ పనుల్లో భాగంగా మట్టితో రోడ్డును వెడల్పు చేస్తున్నారు. ఎన్నో రోజులుగా మట్టి రోడ్డుపై ప్రయాణం సాగిస్తూ వర్షం పడినప్పుడల్లా అనేక ఇబ్బందులు పడ్డామని, బీటీ రోడ్డు నిర్మాణం అవుతున్నందున తమ ఎన్నో ఏళ్ల కల నెరవేరిందని తండావాసులు హర్షం వ్యక్తం చేశారు.

నిజాంపేట తైబజార్ వేలం

నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో తైబజార్ వేలం పాట మంగళవారం నిర్వహించారు. ఏడుగురు సభ్యులు వేలంపాటలో పాల్గొనగా రూ.2.21 లక్షలకు బండారి చంద్రయ్య దక్కించుకున్నారు.

భూములు కోల్పోతున్న రైతులతో ఆర్డీఓ సమావేశం



నవతెలంగాణ-నర్సాపూర్

సంగారెడ్డి కెనాల్‌లో భూములు కోల్పోతున్న శివంపేట మండల పరిధిలోని చిన్న గొట్టిముక్కుల గ్రామ రైతులతో మంగళవారం నర్సాపూర్ పట్టణంలోని రైతు వేదికలో రైతులతో ఆర్డిఓ మైపాల్ సమావేశం నిర్వహించారు. భూములు కోల్పోతున్న రైతులు ఏమైనా సమస్యలు ఉంటే తెలపాలని పలు సూచనలు చేసి రైతుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కమలాద్రి, ఆర్ఐ కిషన్ రైతులు ఉన్నారు.

ధర్నాతో సంబంధం లేని తమను అరెస్ట్ చేశారు



నవతెలంగాణ-పాపన్నపేట: ధర్నాతో సంబంధంలేని తమను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారని తెలంగాణ స్వతంత్ర యూనియన్ జిల్లా అధ్యక్షులు సాయాగౌడ్, నాయకులు వరమాత్మ, కిష్టయ్య, సాయిలు, సుధాకర్, వెంకటేశం, దుర్గయ్య, నర్సింలు, విఠల్, నాగయ్యలు తెలిపారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ తమకు ప్రభుత్వం అనుకూలంగా ఉన్నందున ధర్నాకు ఎలాంటి సంబంధం లేదని పేర్కొన్నారు.

బీసీ ఉద్యోగుల క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ



నవతెలంగాణ-చిలిపిచేడ్

తెలంగాణ బీసీ ఉద్యోగుల సంఘం క్యాలెండర్, డైరీని మండల డిప్యూటీ ఎమ్మార్వో సింధూజ మంగళవారం ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ డివిజన్ అధ్యక్షులు శేషాచారి, కార్యదర్శి కృష్ణ, ఆర్థిక కార్యదర్శి కొండలు, రాష్ట్ర అదనపు కార్యదర్శి ప్రసన్న కుమార్ గౌడ్, సభ్యులు వెంకటకృష్ణ, మహేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మల్లన్న స్వామి ఆలయ వార్షికోత్సవం



నవతెలంగాణ -పాపన్నపేట

మండలంలోని తమ్మాయవల్లి మల్లన్న స్వామి ఆలయ వార్షికోత్సవంలో జిల్లా బీజేపి అధ్యక్షులు మల్లేష్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సంధర్భంగా స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట మాజీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ, ఓబిసి జిల్లా అధ్యక్షులు గడ్డం కాశినాథ్, ప్రధాన కార్యదర్శి మెలన్ రెడ్డి, మెదక్ పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్, పాపన్నపేట మండల శాఖ అధ్యక్షులు బీకొండ రాములు తదితరులు పాల్గొన్నారు.

లక్ష తమలపాకులతో ఆంజనేయ స్వామికి అర్చన



నవతెలంగాణ-కొల్చారం

మండల కేంద్రలోని శివాలయంలో ఐదవ వార్షికోత్సవం వేడుకలు శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వంద లీటర్ల ఆవు పాలతో శివలింగానికి అభిషేకం నిర్వహించారు. అలాగే లక్ష తమలపాకుల చేత ఆంజనేయ స్వామికి అర్చన నిర్వహించారు. ఈ సందర్భంగా 1000 వడలను తయారుచేసి వివిధ విగ్రహాలకు నైవేద్యంగా సమర్పించారు. అనంతరం ఆలయం వద్ద అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివాలయ ఉత్సవ కమిటీ సభ్యులతోపాటు సంఘమిత్ర యువజన సంఘం గ్రామ ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. దీంతో గ్రామంలో ఆధ్యాత్మిక శోభ నెలకొంది.

నేడు పశువుల సంత బహిరంగ వేలం పాట

మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి

నవతెలంగాణ-తూప్రాన్



తూప్రాన్ మున్సిపాలిటీలో గురువారం రోజున పశువుల సంత బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ పాతూరు గణేష్ రెడ్డి తెలిపారు. 27వ తేదిన ఉదయం 11 గంటలకు పురపాలక సంఘం కార్యాలయం ఆవరణలో 2025-26 ఆర్థిక సంవత్సరానికిగాను పశువుల సంత వేలంపాట నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వేలం పాట 1, ఏప్రిల్ 2025 నుంచి 31, మార్చి 2026 వరకు వర్తించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి తెలిపారు.

ప్రభుత్వ దవాఖానలో ప్రసవాలను పెంచాలి

- మండలంలో ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్
- ఆసుపత్రిని ఎప్పటికి పరిశుభ్రంగా ఉంచాలి
- హాస్టల్ విద్యార్థులకు రోజు మెనూ పక్కాగా అందించాలని ఆదేశం
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



నవతెలంగాణ-శివ్వంపేట

ప్రభుత్వ ఆసుపత్రిలో అందించే సేవల పట్ల రోగులకు నమ్మకం కలిగేలా వైద్య సేవలను అందించాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్యను పెంచేందుకు ప్రభుత్వ వైద్యులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శివ్వంపేట మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రిని, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో రోగులకు అందుబాటులో ఉండి వైద్య సేవలను అందించాలని వైద్యులకు సూచించారు. ఆసుపత్రి పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని, కలెక్టర్ ఆదేశించారు. గర్భిణీలు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చేలా సిబ్బంది, గ్రామాలలో అవగాహన కల్పించాలన్నారు. వార్డులలో కలియ తిరిగి రోగులను పలకరించి, రోగులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లు మిమ్మల్ని మంచిగా చూస్తున్నారా, రోజులో డాక్టర్లు ఎన్ని సార్లు వచ్చి పరీక్షస్తున్నారని రోగులను అడిగి తెలుసుకున్నారు. దవాఖానలో ఓపి రిజిస్టర్ తనిఖీ చేసి ప్రతి నెలా ప్రభుత్వ ఆసుపత్రిలో, ప్రైవేట్ ఆసుపత్రిలో జరుగుతున్న ప్రసవాల గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని, విధుల పట్ల సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.

విద్యార్థులకు రోజు పక్కాగా మెనూ అందించాలి

ప్రభుత్వ హాస్టలలో ఉండే విద్యార్థులకు ప్రతిరోజూ పక్కాగా మెనూ ప్రకారం భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు. శివ్వంపేట (గూడూరు) కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో ముచ్చటించి విద్యా బోధన, భోజన వసతులు, హాస్టల్‌లో అందుతున్న వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. కూరగాయల స్టోర్ రూమును పరిశీలించి, పప్పు దినుసులు, కూరగాయల నాణ్యతను పరిశీలించారు. సమయానుకూలంగా నాణ్యత ప్రమాణాలతో, పోషకాలతో కూడిన రుచికరమైన భోజనాన్ని అందించాలని సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. పాఠశాల గదులకు వెళ్లి విద్యార్థుల విద్యా సామర్థ్యలను ప్రశ్న, జవాబులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యాభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందని, ప్రభుత్వ పాఠశాలలోనే గుణాత్మక విద్యతో పాటు మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు ఆయన అన్నారు. కస్తూర్బా గాంధీ విద్యాలయంలో పరిశుభ్రతతో పాటు విద్యార్థుల భద్రతకు అధిక ప్రాధాన్యతపై దృష్టి సారించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ సాయిసౌమ్య, విజయ్, కస్తూర్బా ప్రిన్సిపాల్ మంజుల, ఉపాధ్యాయులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

ఆశా వర్కర్లను అరెస్టు చేయడం అన్యాయం

- వారి న్యాయమైన సమస్యలను తక్షణమే పరిష్కరించాలి
- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ.మహేందర్ రెడ్డి



నవతెలంగాణ-వెల్దుర్తి

ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చలో హైదరాబాద్ కార్యక్రమానికి బయలుదేరుతున్న ఆశ వర్కర్లపై ప్రభుత్వం పోలీసులతో దాడి చేయడం, అక్రమ అరెస్టు చేయడం పట్ల సీఐటీయూ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ మహేందర్ రెడ్డి, సీఐటీయూ జిల్లా కోశాధికారిణి కడారి నర్సమ్మ సీఐటీ యూ మండల కార్యదర్శి గౌరీ నరేందర్, హమాలి సంఘం కార్మికులుతో కలిసి మంగళవారం మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు కాంగ్రె స్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఆశాలకు రూ.18 వేల కనీస వేతనం నిర్ణయించిన హామీని అమలు చేయాలని, ఏఎన్ఎం ట్రెనింగ్ పూర్తి అయిన వారికి ప్రమోషన్ , సౌకర్యం ఇన్సూరెన్స్ సౌకర్యం ఆదివారంతో పాటు పండుగలకు సెలవులు ఇవ్వాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్, పని భారం తగ్గింపు తదితర డిమాండ్ల పరిష్కారం కోసం చలో హైదరాబాద్ కార్యక్రమానికి బయలుదేరుతున్న ఆశ వర్కర్లపై ప్రభుత్వం పోలీసులతో దాడి చేసి, అమానుషంగా అరెస్టు చేయడానికి సీఐటీయూ మెదక్ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. వెంటనే ఆశా వర్కర్లలతో చర్చలు జరిపి న్యాయమైన డిమాండ్లను పరిష్క రించాలని డిమాండ్ చేశారు. పోలీసులతో ఉద్యమాన్ని అణిచివేయాలనుకుంటే ఉద్యమం ఉధృతంగా మారుతుంద న్నారు. ఆశాలకు రోజు రోజుకు పనిభారం పెరుగుతుందని, వేతనం మాత్రం పెరగడం లేదన్నారు. శాంతియుతంగా నిరసన చేసేందుకు వెళ్తున్న ఆశాలను నడిరోడ్డు మీద ఈడ్చు కెళ్లి అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఇప్పటికైన ప్రభుత్వం చర్చించి ఆశాల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి నర్సమ్మ, సీఐటీయూ మండల నాయకులు గౌరీ, నరేందర్ హమాలి సంఘ కార్మికులు పాల్గొన్నారు.

బ్యాంకింగ్ సేవల గురించి అవగాహన



నవతెలంగాణ-నిజాంపేట : మండల పరిధిలోని నగరం గ్రామంలో వీడ్స్ ఆర్థిక అక్షరాస్యతా కేంద్రం హవేలీ ఘనపూర్ వారి ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్, బ్యాంకింగ్ సేవల గురించి డిజిటల్ బ్యాంకింగ్ గూర్చి అవగహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మొహమ్మద్ ఆరీఫ్ హుస్సేన్ ఆర్థిక అక్షరాస్యత కేంద్రం చెందిన కౌన్సిలర్స్ కె.నరేష్ కుమార్, బి. నరేష్, టి.వంశీ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కార్మికులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో ఎస్ఆర్ఈజీఎస్ సీనియర్ మేట్ గోపి, గ్రామ ఉపాధి హామీ కార్మికులు పాల్గొన్నారు

నత్నయపల్లిలో ఉచిత పశు వైద్య శిబిరం

నవతెలంగాణ-నర్సాపూర్



మండల పరిధిలోని నత్నయ పల్లి గ్రామంలో మంగళవారం నేషనల్ ఆగ్రో ఫౌండేషన్ సహకారంతో, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యం లో ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ ఈ కార్యక్రమానికి జిల్లా పశువైద్యాధి. కారి వెంకటయ్య హాజరై మాట్లాడారు. పాడి పశువులు ఆరోగ్యంగా ఉండాలన్న, పాల దిగుబడి పెరగాలన్న, పునరు త్పత్తి సమస్యలు రాకుండా ఉండాలన్న, మినరల్ మిక్సర్, ఖనిజ లవణ మిశ్రమం, కాల్షియం పశువులకు ఇచ్చే మోపు లో ఉండాలన్నారు. అలాగే వేసవిలో పశువులను మేపు యాజమాన్య పద్ధతులు పశుగ్రాసాల పద్ధతులను వివ రించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ జనార్దన్ రావు, పశు వైద్య అధికారులు డాక్టర్ స్వప్న, ప్రియాంక, సౌమిత్ కుమార్, పారేనా నేషనల్ ఆగ్రో ఫౌండేషన్ అధి కారి గజేంద్రియన్, సిబ్బంది రాజ్ కుమార్, రామకృష్ణ, వీరే శం, గ్రామస్తులు ఉదయ్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

ముగిసిన పలుగు మీది పోచమ్మ తల్లి జాతర ఉత్సవాలు

- అంగరంగ వైభవంగా బండ్ల ఊరేగింపు



నవతెలంగాణ-నర్సాపూర్

హత్నూర మండల పరిధిలోని శేరఖాన్‌పల్లి గ్రామ సమీపంలో ఉన్న పలుగు మీది పోచమ్మ తల్లి జాతర ఉత్సవాలు మంగళవారం ఘనంగా ముగిశాయి. చివరి రోజు మంగళవారం బండ్ల ఊరేగింపు కార్యక్రమం శివసతుల ఆటపాటల మధ్య, పోతరాజుల విన్యాసాల మధ్య కన్నుల పండగగా నిర్వహించారు. మూడు రోజులపాటు జాతర ఉత్సవాలకు సహకరించిన పాలకవర్గానికి, ప్రజలకు ఆలయ చైర్మన్ మల్ల గౌడ్, కార్యనిర్వాహక అధికారి దేవనాదం, పండితుడు శ్రీకాంత్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

బగలాముఖీ శక్తిపీఠంలో అమ్మవారికి మహాపూజలు

నవతెలంగాణ-శివ్వంపేట



దేశంలోనే మొట్టమొదటిగా, తెలుగు రాష్ట్రాలలో ప్రప్రథమంగా నిర్మితమైన, అత్యంత శక్తిపీఠాలలో ఒకటైన మెదక్ జిల్లా శివ్వంపేట శ్రీబగలాముఖీ శక్తిపీఠంలో బగలాముఖీ అమ్మవారికి అత్యంత ప్రీతిపాత్రమైన మంగళవారం ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలతో పాటు మహాపూజలు నిర్వహించారు. అమ్మవారి ఉపాస కులు, బ్రహ్మర్షి శాస్త్రుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో శక్తిపీ ఠం ప్రధాన అర్చకులు కమలేష్ పండిత్ అమ్మవారిని పీత వర్ణ పుష్పాలు, పీతవర్ణ వస్త్రాలతో విశేషంగా అలంకరించి, అమ్మవారికి మహాపూజలతో పాటు రుద్రయామల బగలా అష్టోత్తర నామర్చ నలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి ప్రీతిపా త్రమైన పసుపుతో అర్చన (హరిద్రార్చన) నిర్వహించడమే కాకుండా అభిషేకం, మంగళహారతి, మంత్రపుష్పం కార్యక్ర మాలను అత్యంత వైభవంగా నిర్వహించి, వివిధ రకా లఫలాలతో నైవేద్యం సమర్పించారు. అమ్మవారిని దర్శనం చేసుకునేందుకు హాజరైన భక్తులకు ప్రధాన అర్చకులు కమలేష్ పండిత్ భక్తులకు అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు.

వెల్దుర్తి నుంచి మెదక్ వరకు డబల్ రోడ్డు నిర్మించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కడారి నర్సమ్మ
- సీపీఐ(ఎం) జెండా ఊపి పాదయాత్ర ప్రారంభించిన నర్సమ్మ



నవతెలంగాణ-వెల్దుర్తి

వెల్దుర్తి నుంచి మెదక్ వరకు రోడ్డు సరిగా లేక సౌకర్యాలు లేక ఎన్నో ఏళ్ల నుంచి రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నా పట్టించుకునే నాయకుడే కరవయ్యారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కడారి నర్సమ్మ అన్నారు. నిత్యం విద్యార్థులు, వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులు, వ్యవసాయదారులు, ఈ రోడ్డు వెంబడి ప్రయాణం సాగిస్తూ ప్రమాదాలు జరిగి అనేక మంది మృత్యువాత పడ్డారన్నారు.

వెల్దుర్తి నుంచి కలెక్టరేట్ వరకు పాదయాత్ర

రోడ్లకు మరమ్మత్తు పనులు చేపట్టి పప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మెదక్ జిల్లా సీపీఐ(ఎం) కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రం వెల్దుర్తి నుంచి మెదక్ వరకు చేపట్టిన పాదయాత్ర కార్యక్రమాన్ని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కడారి నర్సమ్మ సీపీఐ(ఎం) జెండా ఊపి ప్రారంభించారు. ఈ పాదయాత్రలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గౌరీ, శివంపేట్ మండల కార్యదర్శి మహేందర్ రెడ్డి,. నరేందర్, అసంఘటిత రంగ కార్మికులు పాల్గొన్నారు. ఉప్పులింగాపూర్, కొత్తపల్లి, రామయ్యపల్లి, బండపోసనపల్లి, శెట్టిపల్లి, మెదక్ కలెక్టరేట్ చేరుకొని డబల్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి వెంటనే పనులు ప్రారంభిం చాలని డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్‌కు అందజేయనున్నట్లు సీపీఐ(ఎం) మెదక్ జిల్లా కార్యదర్శి కడారి నర్సమ్మ తెలిపారు. అసంఘటిత రంగ కార్మికులు పాల్గొన్నారు.

ఉచిత ఆరోగ్య శిబిరానికి అనూహ్య స్పందన

- 300 మందికి పైగా రోగులకు పరీక్షలు
- ఉచితంగా మందుల పంపిణీ



నవతెలంగాణ-మనోహరాబాద్

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వివిఎస్‌టి ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలో ముప్పిరెడ్డిపల్లి గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య ఆరోగ్య శిబిరానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన వచ్చింది. సుమారు 300 మంది వరకు వైద్య ఆరోగ్య పరీక్షలు చేయించుకోగా వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. వైద్య ఆరోగ్య శిబిరానికి ఎంపీడీవో కృష్ణ మూర్తి, రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్‌లు హాజరై రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులను అభినందించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ, తూప్రాన్‌లోని వివిఎస్‌టి ఇండస్ట్రీస్ వారి సహకారంతో మనోహరాబాద్ మండలంలోని ముప్పిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ భవనంలో మంగళవారం మల్టీ స్పెషాలిటీ ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. వివిఎస్‌టి సీనియర్ మేనేజర్ కిషోర్ కుమార్, కంపెనీ అసిస్టెంట్ సెక్యూరిటీ ఆఫీసర్ గోపికృష్ణ ఇండియన్ రెడ్ క్రాస్ ప్రతినిధులతో కలిసి ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించారు. ప్రతి సంవత్సరం తాము రెడ్ క్రాస్ సంస్థతో కలిసి కంపెనీ పరంగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. రెడ్ క్రాస్ సంస్థ రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి ఆరోగ్య శిబిరంలను నిర్వహిస్తూ పేదలకు సేవలు అందించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ప్రైవేటు ఆసుపత్రులకు చెందిన ప్రత్యేక వైద్య బృందం గ్రామానికి చేరుకొని ఉచిత వైద్య పరీక్షలను నిర్వహించారు. అంతేకాకుండా రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. వైద్య బృందంలో ఐశ్వర్యా రెడ్డి, రోనిత్ రెడ్డి, డాక్టర్ తేజస్వారి, కే అమూల్య రెడ్డి, శ్రేయ సింగ్,రమాదేవి, షాదిన్ మహాదీన్, లిఖిత, సుమానియాతో పాటు పలువురు డాక్టర్లు పాల్గొని వైద్య సేవలు అందించారు. ఈ వైద్య పరీక్షల్లో సుమారు 300 వందల మందికి పైగా రోగులు వివిధ రకాల వైద్య పరీక్షలు చేయించుకున్నారు. దంత పరీక్షలు, నరాలకు సంబం ధించిన కీళ్ల నొప్పులు, దగ్గు ,దమ్ము రోగులను డాక్టర్ల బృం దం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా చైర్మన్ లయన్ డాక్టర్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి, రాష్ట్ర సభ్యులు సింగం శ్రీనివాసరావు, కార్యదర్శి టి.సుభాష్ చంద్రబోస్, ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, కోశాధికారి డి.జి.శ్రీనివాస శర్మ, మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు పి.దామోదర్ రావు, దేమే యాదగిరి, మద్దెల సత్యనారాయణ, మద్దెల రమేష్, వంగరి కైలాసం, సభ్యులు తోట శ్రీనివాస్ గుప్తా,వి. సతీష్ రావు, మనోహరాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిహెచ్ఓ లక్ష్మి, బాలనర్సయ్య, డాక్టర్ జ్యోత్స్న దేవి, డాక్టర్ సమత, డాక్టర్ ప్రియాంకతో పాటు వైద్య సిబ్బంది, గ్రామానికి చెందిన పలువురు నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆశాలను అరెస్టు చేయడం అన్యాయం

- కళ్లకు గంతలు కట్టుకొని వినూత్న నిరసన
- న్యాయమైన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్



నవతెలంగాణ-శివ్వంపేట

తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించించాలని చలో హైదరాబాద్ కార్యక్రమానికి తరలిన ఆశ వర్కర్లపై పోలీసులు దాడి చేయడం అన్యాయమని మండల ఆశ వర్కర్ల సంఘం కార్యదర్శి రేణుక అన్నారు. అమానుషంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ మంగళవారం శివ్వంపేట మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం దగ్గర కళ్లకు నల్ల గంతలు కట్టుకొని నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కార్యదర్శి రేణుక మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు, తర్వాత ఇచ్చిన హామీ మేరకు ఆశాలకు రూ.18 వేల కనీస వేతనం నిర్ణయించి అమలు చేయాలని, ఏఎన్ఎం ట్రెనింగ్ పూర్తయిన వారికి ప్రమోషన్ సౌకర్యం, ఇన్సూరెన్స్ సౌకర్యం, ఆదివారంతో పాటు పండుగలకు సెలవులు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పని భారం తగ్గింపు తదితర డిమాండ్ల పరిష్కారం కోసం చలో హైదరాబాద్ కార్యక్రమానికి తరలిన ఆశ వర్కర్లపై పోలీసులు దాడి చేయడం, అమానుషంగా అరెస్టు చేయడానికి ఆశా కార్యకర్తల మండల కమిటీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. వెంటనే ఆశ వర్కర్లకు చర్చలు జరిపి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పోలీసులతో ఉద్యమాన్ని ఆపాలనుకుంటే ఈ ఉద్యమం ఉధృతంగా ముందుకు వస్తుందని ఆశా వర్కర్లకు ఆ చరిత్ర ఉన్నదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆశలకు పని భారం పెరుగుతున్నదని, కానీ వేతనం పెంచడం లేదన్నారు. సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అన్ని జిల్లాల్లో ఆందోళన కార్యక్రమాలు అధికారులకు వినతి పత్రాలు, కలెక్టర్ కార్యాలయాలు ముట్టడిని చేశారని చివరగా చలో హైదరాబాద్ నిర్వహించిన ఆశాలను నడిరోడ్డు మీద ఇడ్చుకెళ్లారన్నారు. ప్రభుత్వం చర్చించి సమస్యలు పరిష్కరించకపోతే దీర్ఘకాలిక పోరాటాలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశవర్కర్లు రేణుక, లక్ష్మీ గొప్పమ్మ, సునంద, అనూష,శాంత, శ్యామల,మాధవి, భూలక్ష్మి, మంజుల, భాషమ్మఅంజలి, తదితరులు పాల్గొన్నారు.

వీవోఏలను ముందస్తు అరెస్టు చేసిన పోలీసులు





నవతెలంగాణ-చిలిపిచెడ్

మండల పరిధిలోని పనిచేస్తున్న అన్ని గ్రామాల మంగళవారం పోలీసులు ముందస్తు వీవోఏలను అరెస్టు చేశారు. అనంతరం వివోఏలు మాట్లాడుతూ ప్రభుత్వం సెర్పు ఉద్యోగులుగా గుర్తించాలని జీతభత్యాలు రూ.20 వేల వరకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వివోఏలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని గ్రామాలలో ఉండే వివోఏలను స్థానిక పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం వివోఏలకు, మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని చెబుతున్నదని, వివోఏళ్లకు రూ.26 వేల జీతము ప్రభుత్వం ప్రకటించాలన్నారు. మహిళలకులోన్లు ఇప్పించడం వారిచేత కట్టించడం ఆన్లైన్ సేవలు ఆఫ్లైన్ సేవలు చేయడం జరుగుతుందన్నారు. పని భారం అధికంగా ఉన్నది కాబట్టి మా కుటుంబాలను పోషించుకోలేకపోతున్నామన్నారు. ఇప్పుడు చెల్లిస్తున్న రూ.5000లు, సరిపోవడం లేదన్నారు. ప్రభుత్వము వెంటనే స్పందించి వివోఏల డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుజాత, రామలక్ష్మి కవిత, లక్ష్మి, లలిత, సౌందర్య తదితరులు పాల్గొన్నారు.

మల్లన్న జాతరలో పాల్గొన్న ప్రముఖులు

నవతెలంగాణ-శివ్వంపేట

మండలంలోని కొంతాన్‌పల్లి గ్రామంలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న మల్లన్న జాతర ఉత్సవాలలో ఎంపీపీల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షులు, శివ్వంపేట మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జెడ్పీ మాజీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, మాజీ జడ్పీటీసీ రమేష్ గౌడ్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఆకుల శ్రీనివాస్, డీలర్ జగజీవన్ రెడ్డి, రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు నాగేశ్వర్ రావు, సీతఊట మధు యాదవ్, గ్రామ కమిటీ అధ్యక్షులు సంతోష్ కుమార్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్య అతిథులను జాతర నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సన్మానించి, స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.



నవతెలంగాణ
4
సమగ్ర తెలుగు దినపత్రిక
సిద్దిపేట
బుధవారం | 26 మార్చి 2025 | www.navatelangana.com

ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

- ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ కార్యదర్శి తాడూరు భరత్ కుమార్

నవతెలంగాణ-చేర్యాల



ప్రస్తుతం విద్యాసంవత్సరం పూర్తి కాక ముందే వచ్చే విద్యాసంవత్సరానికి ముందస్తుగా అడ్మిషన్లు చేస్తున్న చేర్యాల పట్టణ కేంద్రంలోని శ్రీ చైతన్య, ఓక్లే విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ కార్యదర్శి తాడూరు భరత్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణ కేంద్రంలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ముందస్తు అడ్మిషన్లు చేయిస్తున్నారని కొద్ది రోజుల క్రితం మండల విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేయగా విద్యాశాఖ అధికారి విచారణ చేపట్టినప్పటికి దానిని ఖాతరు చేయకుండా అడ్మిషన్లు కొనసాగిస్తున్నాయని ఆరోపించారు. అడ్మిషన్ల తోపాటు విద్యార్థులకు ఇప్పటికే పుస్తకాలను అమ్మకానికి పెట్టారన్నారు. శ్రీ చైతన్య పాఠశాలలో ముందస్తుగా పదో తరగతి క్లాసులు చెపుతున్నారని, ఈ పాఠశాలల్లో విద్యాశాఖ అధికారి తనిఖీలు చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పాఠశాలల ఎదుట ధర్నాలు నిర్వహిస్తామని, పాఠశాలను సీజ్ చేపిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో డివిజన్ నాయకులు లెనిన్, అజయ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీలో ప్రత్యేక ప్యాకేజీ కేటాయించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య

నవతెలంగాణ-గజ్వేల్



మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ ముంపు గ్రామాల ప్రజలకు పూర్తిస్థాయిలో అసెంబ్లీలో ప్రత్యేక ప్యాకేజీలు కేటాయించాలని, ప్లాట్లు రిజిస్ట్రేషన్లు చేయాలని సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్‌లో సర్వం కోల్పోయిన కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. గత ప్రభుత్వం ప్యాకేజీలు ఇచ్చిన కోర్టులు, ఇతర రకరకాల కారణాలతో అనేకమందికి ప్యాకేజీలు, ఇళ్ల స్థలాలు, ఇండ్లు రాలేదన్నారు. నేటికీ ప్రభుత్వ అధికారుల చుట్టూ తిరగడం జరుగుతుందని, అనేక సందర్భాల్లో దరఖాస్తులు చేసుకున్నారని, ప్రభుత్వం నమోదు చేసుకున్న ఆన్లైన్ లో ఉన్నాయని అన్నారు. ప్రభుత్వం ప్రత్యేక చొరవతో అధికారులను నియమించి సమస్యల పరిష్కారం చేయాలని అన్నారు. కొద్దిమందికి ఇండ్లు అలాట్మెంట్ చేసిన, ప్లాట్లు ఇచ్చిన ఇంతవరకు రిజిస్ట్రేషన్లు కాలేదన్నారు.

భూపరిహారం అందించండి

- తహసీల్దారుకు దాచారం భూనిర్వాసితుల వినతి



నవతెలంగాణ-బెజ్జంకి

దాచారం గ్రామ శివారులో సర్వే నంబర్ 124 యందు గత ప్రభుత్వం పారిశ్రామిక అభివృద్ధికి సుమారు 356 ఎకరాల భూమిని రైతుల వద్ద సేకరించి కొంతమంది రైతులకు పరిహారమందజేసి, మరికొందరికందజేయలేదని ప్రభుత్వానికి భూనిర్వాసితులు విజ్ఞప్తి చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్ యందు తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డికి భూపరిహారమందజేయాలని బాధిత భూనిర్వాసితులు వినతిపత్రమందజేశారు. భూపరిహారమందజతలో సంబంధిత అధికారులు మామూళ్లందుకుని భూమిలేనివారిని భూనిర్వాసితులుగా జాబితాలో చేర్చి ప్రజాధనం దుర్వినియోగానికి పాల్పడ్డారని, భూపరిహా మందజేసిన జాబితాపై పున్ణ పరిశీలించి చట్టపరమైన చర్యలు చేపట్టి అర్హులైన దళిత నిర్వాసితులకు న్యాయం చేయాలని బాధితులు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

ఇంజనీరింగ్ కాలేజ్ మంజూరీ హర్షనీయం

- సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్

నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్



హుస్నాబాద్‌లో ఇంజనీరింగ్ కాలేజ్ మంజూరీ హర్షనీయమని, మంజూరీకి కృషి చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్‌కు సోమవారం సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గం గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో కంటే రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ హయాంలో అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందని అన్నారు. ఎన్నికల సమయంలో హుస్నాబాద్ ప్రాంతానికి ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలకు నిధులు మంజూరు చేస్తున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో హుస్నాబాద్ ఎడ్యుకేషన్ హబ్‌గా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు.

వైద్య శాఖపై ప్రభుత్వం శీతకన్ను

- శాసనమండలిలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్



వైద్య శాఖపై కాంగ్రెస్ ప్రభుత్వం శీతకన్ను పెట్టిందని వైద్యశాఖపై నిర్లక్ష్యం చేస్తుందని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి శాసనమండలిలో మండిపడ్డారు. మంగళవారం శాసనమండలి సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో కేసీఆర్, హరీశ్‌రావు నాయకత్వంలో వైద్యశాఖకు పెద్దపీట వేసి నిధులు మంజూరు చేశామని సభా దృష్టికి తీసుకుపోయారు. బడ్జెట్ పరంగా కేటాయింపులు వైద్య శాఖకు న్యాయపరంగా జరగలేదని ఆవేదన చెందారు. గత ప్రభుత్వంలో వైద్య శాఖకు నిధులు కేటాయించి మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేశామని గుర్తు చేశారు.

డ్రైవర్ ఆజాగ్రత్తతే

- కరీంనగర్ ఒకటో డిపో మేనేజర్ విజయ మాదురి

నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని ముత్తన్నపేట గ్రామ శివారులో సోమవారం చోటుచేసుకున్న హైర్ విత్ ఆర్టీసీ బస్ ఘటనలో డ్రైవర్ ఆజాగ్రత్తతే ప్రధాన కారణమని కరీంనగర్ ఒకటో డిపో మేనేజర్ విజయ మాదురి మంగళవారం తెలిపారు. హైదారాబాద్ ఆర్టీసీ ప్రధాన కార్యాలయం నుంచి ప్రత్యేక నిపుణులు బస్ ఘటనపై పూర్తిస్థాయిలో పరిశీలించి బసుకు ఎలాంటి మెకానికల్ సమస్యల్లేవని డ్రైవర్ ఆజాగ్రత్తతే ఘటనకు ప్రధాన కారణమని తెల్చారని డిపో మేనేజర్ తెలిపారు.

ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడి పాడే మోసిన మందకృష్ణ మాదిగ

నవతెలంగాణ-నంగునూరు



ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షునిగా కొనసాగిన గంధ మల్ల యాదగిరి అనారోగ్యంతో మంగళవారం తెల్లవారుజామున చికిత్స పొందుతూ మృతి చెందాడు. యాదగిరి మొదటి నుంచి ఎమ్మార్పీఎస్ కార్యక్రమాల్లో క్రియాశీలకంగా పాల్గొనేవారు. యాదగిరి స్వగ్రామం నంగునూరు మండలం నర్మెట గ్రామం కార్యకర్త మరణ వార్త తెలుసుకున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ గ్రామానికి చేరుకొని గంధ మల్ల యాదగిరికి నివాళులర్పించి అంతిమయాత్రలో పాల్గొని పాడే మోశారు. అతని కుటుంబానికి ఎమ్మార్పీఎస్ అండగా ఉంటుందని తెలిపారు. యాదగిరి కి వృద్ధురాలైన తల్లి రాజవ్వ, భార్య జ్యోతి, కుమార్తెలు శ్రీ చందన, సాయి నీల, కుమారుడు అయాన్స్ ఉన్నారని గ్రామస్తులు తెలిపారు. అతని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

మల్లన్న ఆలయ బుకింగ్ ఆదాయం రూ.76 లక్షలు

నవతెలంగాణ-కొమురవెల్లి



కొమురవెల్లి మల్లన్న జాతర పదో వారం మూడు రోజుల బుకింగ్ ఆదాయం రూ.76,13,190లు వచ్చినట్లు ఆలయ అధికారులు మంగళవారం వెల్లడించారు. శనివారం రూ. 6,66,205, ఆదివారం రూ.54,96,964, సోమవారం రూ.14,50,021,లు వచ్చాయని తెలిపారు. భక్తులు స్వామివారి దర్శనాలు, లడ్డు ప్రసాదం, పట్నాలు, బోనాలు, టికెట్ల అమ్మకాల ద్వార మల్లన్న జాతర చివరి వారం ఈ ఆదాయం వచ్చిందని ఆలయ ఈవో రామాంజనేయులు తెలిపారు.

చీలాపూర్ ఎల్లమ్మ ఆలయంలో నగదు అపహరణ

- పోలీసులకు ఫిర్యాదు చేసిన గౌడ సంఘ నాయకులు

నవతెలంగాణ-బెజ్జంకి



మండల పరిది లోని చీలాపూర్ గ్రామం లోని ఎల్లమ్మ ఆలయం లో సోమవారం గుర్తు తెలియని వ్యక్తులు చొంబడి హుండి నగదు అపహ రించుకుపోయి నట్టు గౌడ సంఘ నాయకులు తెలిపారు. మంగళవారం స్థానిక గౌడ సంఘ నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు పోలీసులు ఆలయాన్ని సందర్శించి పరిశీలించారు.

ఎస్ఏఎంఎస్ పథకానికి 54 దరఖాస్తులు

నవతెలంగాణ-బెజ్జంకి

ఎస్ఏఎంఎస్ పథకంలో మహిళ రైతులకు ప్రభుత్వం రాయితీపై అందజేస్తున్న వ్యవసాయ పనిముట్లకు సుమారు 54 మంది రైతులు దరఖాస్తులు అందజేశారని మండల వ్యవసాయ శాఖాధికారి సంతోష్ మంగళవారం తెలిపారు. ఎస్ఏఎంఎస్ పథకంలో అర్హులైన మహిళ రైతులను ముగ్గురు కమిటీ సభ్యులు ఎంపిక చేస్తారని ఏఓ సంతోష్ తెలిపారు.

నిర్దిష్టమైన ప్రణాళికతో సివిల్ సర్వీసెస్ సాధించొచ్చు

- జిల్లా కలెక్టర్ మను చౌదరి

నవతెలంగాణ-సిద్దిపేట

ఖచ్చితమైన పట్టుదల, స్పష్టమైన లక్ష్యం, నిర్దిష్టమైన ప్రణాళికతో కృషి చేస్తే సివిల్ సర్వీసెస్ పరీక్షలు సులభంగా పాస్ కావచ్చని జిల్లా కలెక్టర్ మను చౌదరి విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ స్కిల్ అండ్ నాలెడ్జ్ సెంటర్, కెరీర్ అండ్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో సివిల్ సర్వీసెస్‌పై అవగాహన సదస్సు మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రిలిమినరి పరీక్ష, మెయిన్స్ పరీక్షల్లో ఉండే పేపర్ల మార్కుల విధానం, ఇంటర్వ్యూ కు ఎలా సిద్ధం అవ్వాలి, రిఫరెన్స్ పుస్తకాలుగా ఏమీ ఉపయోగపడతాయి, నోట్స్ తయారు చేసుకునే విధానం గురించి సుమారు రెండు గంటలపాటు సమగ్రంగా వివరించారు. అనంతరం విద్యార్థులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. డిగ్రీ విద్యార్థుల కోసం అమూల్యమైన సమయాన్ని కేటాయించి, సివిల్ సర్వీసెస్‌పై అవగాహన కల్పించినందుకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి సునీత కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కెరీర్ అండ్ గైడెన్స్ సెల్, టీఎస్‌కేసీ కోఆర్డినేటర్ డాక్టర్ జె



ఉమామహేశ్వరి, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి అయోధ్య రెడ్డి, డాక్టర్ గోపాల సుదర్శనం, డాక్టర్ సి. హెచ్ మధుసూదన్, పరిపాలన అధికారి సులేమాన్, పిట్ల దాసు, డా.లీలావతి, మహేష్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం అభినందనీయం

- మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు

నవతెలంగాణ-సిద్దిపేట



స్థానిక సిటిజన్స్ క్లబ్‌లో మెడికేర్ రిచ్ హాస్పిటల్, నీలకంఠ దంత వైద్యశాల ఆధ్వర్యంలో చేపట్టిన ఉచిత వైద్య శిబిరం అభినందనీయమని మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు అన్నారు. క్లబ్ అధ్యక్షులు రమేష్, మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్‌తో కలిసి ఆమె మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. క్లబ్ సభ్యులు, వారి కుటుంబ సభ్యులు, ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పైన శ్రద్ధ తీసుకోవాలని కోరారు. కార్డియాలజీ, జనరల్ మెడిసిన్, సర్జన్, ఆర్థోపెడిక్, గైనకాలజీ, దంత, కన్ను, యూరాలజీ, న్యూరాలజీ వైద్య సేవలతో పాటు బి పి టెస్ట్, షుగర్ టెస్ట్, 2డిఇకో, ఇసిజి టెస్టులు కూడా చేసినట్లు తెలిపారు. ఉచితంగా మందులు అందించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ రాజనర్సు, సిటిజన్స్ క్లబ్ జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వీవోఏలను అక్రమ అరెస్ట్ చేయడం సరికాదు

- సమస్యలు పరిష్కరించాలని అడిగితే అరెస్టు చేస్తారా..?
- వీవోఏల జిల్లా అధ్యక్షుడు కిష్టయ్య, యమునా

నవతెలంగాణ-మిరుదొడ్డి



వీవోఏల సమస్యలు పరిష్కరించాలని ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని వెళ్తుంటే పోలీసులు దౌర్జన్యంగా మహిళలని చూడకుండా అరెస్టు చేయడం సరికాదని వీవోఏల జిల్లా అధ్యక్షుడు కిష్టయ్య, యమునా అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలాభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్న వీవోఏలకు కనీస వేతనాలు ఇవ్వకుండా మొండివైఖరి చేస్తున్న ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ అరెస్టు చేయడం సంజసం కాదన్నారు. మహిళా సంఘాల అభివృద్ధి కోసం పనిచేస్తున్న వీవోఏలకు కనీస వేతనం రూ.20వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వివోఏలకు కనీస సౌకర్యాలు, ప్రమాద బీమా ఆన్లైన్ పనుల నిర్వహణ కోసం ల్యాప్టాప్ సెల్ ఫోన్లు అందించాలన్నారు. మహిళల కోసం పనిచేస్తున్న వారును గుర్తించకుండా వారితో వెట్టిచాకి చేయించుకోవడం సరికాదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లాలోని వీవోఏ లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గ్రామ గ్రామాన పార్టీ నిర్మాణానికి పునరంకితమవుదాం

- ప్రభుత్వాలు మారినా పేద, కార్మిక, రైతుల సమస్యలు పరిష్కారం కావడం లేదు
- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి

నవతెలంగాణ-చేర్యాల

గ్రామ గ్రామాన కమ్యూనిస్టు పార్టీ నిర్మాణానికి కార్యకర్తలు సన్నద్ధం కావాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. సీపీఐ శతాబ్ది వార్షికోత్సవాల సందర్భంగా మంగళవారం చేర్యాల పట్టణ కేంద్రం లోని గాంధీ చౌరస్తా నుంచి అంగడి బజార్ వరకు సీపీఐ శ్రేణులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన బహిరంగ సభకు ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా హాజరైన చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ.. నిరంతరం భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం సామాజిక న్యాయం కోసం అణగారిన వర్గాల ఆశయాల సాధనకు పోరాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభించిన ప్రజావ్యతిరేక విధానాలపై అలుపెరగని పోరాటాలు సీపీఐ నిర్వహిస్తుందన్నారు. అనేక పార్టీలు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చి కాలగర్భంలో కలిసిపోయినట్టు చరిత్ర చెబుతుందని, నేటికీ 100 ఏండ్లు పూర్తి చేసుకున్న ఒకే ఒక్క పార్టీ సీపీఐ మాత్రమేనన్నారు. హైదరాబాద్ నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నిర్వహించి పేదల పక్షాన వెట్టి చాకిరిని రూపుమాపి దున్నేవాడికే భూమి కావాలని జరిగిన పోరాటాటంలో 4500 మంది కమ్యూనిస్టులు ప్రాణత్యాగం చేశారని, 5 వేల గ్రామాలు రాజరికం పాలన నుంచి విముక్తి పొందాయని 10 లక్షల ఎకరాలు భూమి పేదలకు



పంచిన పోరాట ఘట్టం చరిత్రలో నిలిచిందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ శ్రేణులు బలమైన ఉద్యమ పోరాటాలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. అనంతరం సీపీఐ రాష్ట్ర సీనియర్ నాయకులను శాలువాలతో ఘనంగాసన్మానించారు. ఈకార్యక్రమంలో సీపీఐ సిద్దిపేట, జనగామ జిల్లాల కార్యదర్శులు మంద పవన్, సీహెచ్ రాజారెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు గడిపే మల్లేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు బట్టు దయానంద రెడ్డి, జాగిరి సత్యనారాయణ, ఎడల వనేష్, కిష్టాపురం లక్ష్మణ్, కనుకుంట్ల శంకర్, జేరిపోతుల జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కనెక్షన్‌కి అనుమతి తప్పనిసరి

- మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్

నవతెలంగాణ-సిద్దిపేట

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కనెక్షన్‌కి అనుమతి తప్పనిసరి తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ పట్టణ ప్రజలకు సూచించారు. మంగళవారం ఉదయం పట్టణంలోని పలు ప్రాంతాలను ఆయన సందర్శించారు. పాత మార్కెట్లో కూరగాయల విక్రయదారులతో మాట్లాడుతూ.. తమ దుకాణాల వద్ద వెలుపడేటువంటి చెత్తను రోడ్డుపైన బహిరంగ ప్రాంతాల్లో వేయకూడదని సూచించారు. పట్టణ ప్రజల కొరకు ఏర్పాటు చేసిన పబ్లిక్ టాయిలెట్లు గత కొద్ది రోజులుగా అందుబాటులో లేవని కమిషనర్ దృష్టికి తీసుకురాగా, వెంటనే అట్టి పబ్లిక్ టాయిలెట్ నిర్వాహకుడు పిలిచి వెంటనే మూత్రశాలలను మరమ్మతులు చేయించి త్వరితగతిన తిరిగి ప్రజల సౌకర్యార్థం వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. 21 వ వార్డులో టిఫిన్ సెంటర్ భవనం అండర్ గ్రౌండ్ డ్రైనేజ్



కనెక్షన్ మున్సిపల్ వారి అనుమతి లేకుండా తీసుకోవడం గమనించి వారికి రూ.15వేలు జరిమానా విధించాలని ఆదేశించారు. పట్టణంలో ఎక్కడైనా అనుమతులు లేకుండా అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ కనెక్షన్ తీసుకున్నట్లయితే వారు తప్పనిసరిగా అనుమతులకు దరఖాస్తు చేసుకోవాలని దానికి సంబంధించిన రుసుము చెల్లించాలనీ లేనిపక్షంలో భారీ జరిమానాలు తప్పవన్నారు. కాంచిట్ చౌరస్తా పెద్ద సైతం ఏ1 చికెన్ సెంటర్ దుకాణంనీ చికెన్ వ్యర్థాలను నేరుగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీలోకి వేస్తున్నారని గమనించి వారికి రూ.1500 జరిమానా, జమూన్ చికెన్ సెంటర్ వారికి రూ.1000 జరిమానా విధించారు.

ఆటల పోటీల్లో అవగాహన ఉండాలి

- సీడీపీఓ శారద

నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

పాఠశాల వాతావరణన్ని అలవాటు చేయడంతో పాటు చదువుపై ఆసక్తి ఆటల పోటీల్లో అవగాహన కల్పించడం కోసం అంగన్వాడి కేంద్రాల్లో ప్రాజెక్టు పరిధిలో ఈసీసీ డే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సీడీపీఓ శారదా తెలిపారు. సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల మధిర గాంధీ నగర్ అంగన్వాడీ కేంద్రంలో ఈసీసీ డే లో పాల్గొని ఆమె మాట్లాడారు. ఈసీసీ డే కార్యక్రమంలో భాగంగా తల్లిదండ్రులను పిల్లలతో పాటు ఆటలు ఆడిస్తూ, పాటలు పాడిస్తూ మమేకం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ



సందర్భంగా కార్యక్రమంలో హాజరైన తల్లులకు పిల్లల పౌష్టిక ఆహారంపై పిల్లల పెంపుదలపై సీడీపీఓఅవగాహన కల్పించారు. బాలింతలు ,గర్భవతులు కూడా సరైన పోష్కరణ తీసుకోవాలని సూచించారు. ఆట పోటీలలో విజేతలైన విద్యార్థుల తల్లులకు బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో సూపర్వైజర్ సునీత, అంగన్వాడి టీచర్ విజయలక్ష్మి హెల్పర్ శ్రావణి, విద్యార్థుల తల్లులు

నిరుపేద విద్యార్థికి ఉపాధ్యాయులు చేయూత



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల పాములపర్తి పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న పెద్ద బోయిన వంశీ ,అతని సోదరి దివ్య ఇటీవల ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదానికి గురై తీవ్ర గాయాల పాలై ,పదో తరగతి పరీక్షలు రాయలేక పోయాడు. ప్రస్తుతం వారు ఆర్‌వీఎం హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థి తల్లిదండ్రులు పాల వ్యాపారం చేసుకుని జీవనం కొనసాగిస్తున్నారు. ఆర్థికంగా కడు పేదరికంలో ఉన్న వీరికి ఆసుపత్రిలో సుమారు రూ.6 లక్షల వరకు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు. ఈ క్రమంలో విద్యార్థి చదువుతున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాములపర్తి ఉపాధ్యాయ బృందం సమిష్టిగా రూ.20 వేల ఆర్థిక సాయం నగదు రూపంలో విద్యార్థి తండ్రి పెదబోయిన ఎల్లంకు మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు లతీఫ్ సైదా అందజేశారు. విద్యార్థి , వారి సోదరి కుటుంబం త్వరగా కోలుకొని ఆరోగ్యంగా ఉండాలని ఆశించారు.

కార్పొరేట్ శక్తుల మేలు కోసమే 'పీఎం కుసుమ్'

- మాజీ వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు

నవతెలంగాణ-మిరుదొడ్డి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులకు లాభం చేకూర్చేందుకు పీఎం కుసుమ్ పథకాన్ని అమలు చేస్తుందని మాజీ వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు ఆరోపించారు. మండలం అల్వాల గ్రామంలో రైతులు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయాన్ని సోలారైజ్ చేద్దాం, దేశాన్ని శక్తివంతం చేద్దామంటూ మాయమాటలు చెబుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను మోసం చేసే కుట్రలు చేస్తుందని ఆరోపించారు. సబ్సిడీ లేకుండా సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేయడం ద్వారా రైతు అప్పుల ఊబిలో కూరుకుపోయి కార్పొరేట్ శక్తులకే కూలీలుగా మారే పరిస్థితి నెలకొంటుందని ఆరోపించారు. కార్పొరేట్ శక్తుల వద్ద ఉన్న



నల్లధనాన్ని కాపాడే ప్రయత్నానికే కేంద్ర ప్రభుత్వం పీఎం కుసుమ్ పథకం ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకోవాలనే రైతులకు 90శాతం సబ్సిడీ కేంద్ర ప్రభుత్వం అందించే విధంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు బాలరాజు, బిఆర్ఎస్ నాయకులు దిలీప్ రెడ్డి, శ్రీనివాస్, రైతులు పలువురు పాల్గొన్నారు.

గజ్వేల్‌పై కేసీఆర్, హరీశ్‌లది కుటిల ప్రేమ

- డీసీసీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ నియోజకవర్గంపై కేసీఆర్, హరీశ్‌రావులు కుటిల ప్రేమ చూపారని ఈ విషయం ప్రజలకు తెలుసునని డీసీసీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి అన్నారు. మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సిద్దిపేటలో జరిగిన అభివృద్ధి గజ్వేల్లో జరగపోవడానికి ఎవరు కారణం అనేది గజ్వేల్ నియోజకవర్గ ప్రజలకు తెలుసునన్నారు. ముఖ్యమంత్రి నియోజకవర్గంలో ఎన్ని వేల కోట్ల అభివృద్ధి జరిగింది. రాష్ట్ర మంత్రిగా ఉన్న నీ నియోజకవర్గంలో ఎన్ని వేల కోట్లు జరిగిందో..? చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. సిద్దిపేటలో ఉన్న బస్టాండ్ ను కూల్చివేసి దానిని ఆరు నెలల్లో నిర్మాణం చేస్తే గజ్వేల్ బస్టాండ్ నిర్మాణం 9 ఏళ్లు పూర్తయిన నేట కీ బస్టాండ్ అందుబాటులోకి రాలేదని దీనికి కారణం హరీశ్‌రావు కాదా..? అని ప్రశ్నించారు. పదేపదే పాండవుల చెరువును అభివృద్ధి చేశామని చెబుతున్న



హరీశ్‌రావు కోమటి చెరువు మాదిరిగా పాండవుల చెరువును ఎందుకు అభివృద్ధి చేయలేదన్నారు. గజ్వేల్‌లో ఐదు వేల మందికి డబల్ బెడ్ రూమ్ ఇస్తానని చెప్పి మోసం చేసింది కేసీఆర్, హరీశ్ రావు కాదా..? అని అన్నారు. ఎవరు గజ్వేల్‌పై కుటిల ప్రేమ చూపించారో..? చెప్పాలన్నారు. హరీష్ రావు ఆత్మ పరిశీలన చేసుకోవాలని సూచించారు.

యూనివర్సిటీ నిర్మాణానికి రూ.44.12 కోట్లు మంజూరి

నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

రాష్ట్ర ప్రభుత్వం హుస్నాబాద్‌లో యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, శాతవాహన యూనివర్సిటీ నిర్మాణానికి రూ.44.12 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా గ్రంధాలయ చైర్మెన్ కేడం లింగమూర్తి తెలిపారు. సోమవారం హుస్నాబాద్ పట్టణంలో హుస్నాబాద్ కి శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజి మంజూరు చేస్తూ జీవో నెంబర్ 18 ద్వారా తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంపై కాంగ్రెస్ నాయకులు సంబరాలు చేశారు. హుస్నాబాద్ కి శాతవాహన



యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజి తీసుకొచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మెన్ తిరుపతిరెడ్డి, మార్కెట్ వైస్ చైర్మెన్ బంక చందు, చిత్తారి పద్మ , వీరన్న యాదవ్,

కండ్లకు నల్ల గుడ్డలు కట్టుకొని నిరసన

- ఆశాల అక్రమ అరెస్టుల పట్ల ఖండన

నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

ఆశా కార్మికులపై లాఠీ చార్జి చేసి వారిని అక్రమంగా రెస్టు చేయడం సరైన చర్య కాదని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్ అన్నారు. లాఠీ చార్జినీ ఖండిస్తూ అంబేద్కర్ సర్కిల్‌లో ఆశలు కండ్లకు నల్ల గుడ్డలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ.. ఆశాల సమస్యల పరిష్కారానికి చలో హైదరాబాద్ హెల్త్ కమిషనర్ కార్యాలయం ముందు ధర్నా సందర్భంగా ఆశాలు రాష్ట్ర వ్యాప్తంగా వెళితే పోలీసులు ఆశాలను అక్రమంగా అరెస్టు చేసి నిర్బంధించడం, పోలీసులు ఆశాలపై అక్రమ లాఠీ చార్జిలని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పోలిసుల లాఠీ ఛార్జిలో గాయపడిన నారాయణ పేట జయమ్మ అనే ఆశాతో పాటు చాలా మంది ఆశాల పరిస్థితి విషమంగా ఉందన్నారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నవారంతా త్వరగా కోలుకోవాలని సీఐటీయూ జిల్లా కమిటీ కోరుకుంటుందన్నారు. మహిళలైన ఆశా, ల పై రాష్ట్ర ప్రభుత్వం పోలీసులను ఉసిగొల్పడం సిగ్గుచేటని ఆశాలకు జరుగారనిది ఏదైనా జరిగితే రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. దీనికి పోలీసు యంత్రాంగం తలవంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు భూలక్ష్మి,లావణ్య,శోభ,భాగ్య ఆశాలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక

అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆశా వర్కర్లకు రూ.18 వేల ఫిక్సుడ్ వేతనం, ప్రమోషన్లు, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పిస్తామని చెప్పిన కాంగ్రెస్ సర్కార్ వాటిని వెంటనే అమలు చేయాలని సీఐటీయూ దుబ్బాక టౌన్ కన్వీనర్ కొంపల్లి భాస్కర్ డిమాండ్ చేశారు. ప్రభుత్వమేర్పడి ఏడాదిన్నర కావస్తున్నా ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా ఆశా వర్కర్లను అక్రమ అరెస్టులు చేస్తారా.? అంటూ నిలదీశారు. తమ న్యాయమైన డిమాండ్లను అమలు చేయాలని కోరుతూ ఈనెల 24 న చలో హైదరాబాద్ కమిషనరేట్‌కు ధర్నాకు వెళ్తున్న ఆశా వర్కర్లను అక్రమ అరెస్టులు చేయడాన్ని ఖండిస్తూ.. మంగళవారం సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణ కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ చౌరస్తా వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. హామీల అమలు కొరకు చలో కమిషనరేట్ కి వెళ్తున్న ఆశాలను గత ప్రభుత్వంలానే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నియంతృత్వంగా వ్యవహరిస్తూ అక్రమ అరెస్టులు చేయడం అప్రజాస్వామికం అన్నారు. ఫిక్స్ డ్ వేతనం రూ.18 వేలను వెంటనే అమలు చేసి ఉద్యోగ భద్రత,పీఎఫ్,ఈఎస్ఐ అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఈ పోరాటాలు మరింత ఉధృతం చేస్తామని





ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మంజుల,శ్యామల,భారతమ్మ, అనిత, లత, శారద, సంతోష, చంద్రకళ, నాగరాణి, మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌కు తరలిన పంచాయతీ కార్మికులు



నవతెలంగాణ-నంగునూరు

గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం నంగునూరు మండలానికి చెందిన గ్రామ పంచాయతీ కార్మికులు చలో హైదరాబాద్ ఇందిరా పార్క్ ధర్నాకు తరలి వెల్లారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకులు, నంగునూరు మండల శాఖ అధ్యక్షుడు దేవులపల్లి రాజమౌళి మాట్లాడుతూ.. ప్రభుత్వం నిర్వహించే పల్లె ప్రగతి, పారిశుధ్య ఇతర అనేక పేర్లతో గ్రామాలలో నిర్వహించే దాంట్లో గ్రామపంచాయతీ కార్మికులు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. అటువంటిది కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి పెండింగ్ వేతనాలు, బకాయిలు చెల్లించకపోవడం అత్యంత దుర్మార్గం అన్నారు. ఎన్నికల సమయంలో కార్మికులకు మేము అధికారంలోకి వస్తే కనీస వేతనం అమలు చేస్తామని చెప్పిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.మండల ఉపాధ్యక్షులు పిల్లి రవీందర్, బిల్లం బాలయ్య, సానాదుల నర్సింలు, బాల్ నర్సవ్వ , కనకవ్వ, ఉప్పలయ్య తదితరులు తరలి వెల్లారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన శిబిరం



నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణంలోని ప్రభుత్వ నూతన ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు ఆర్థిక అక్షరాస్యత అవగాహన శిబిరం నిర్వహించినట్లు ఆర్‌బీఐ ఎల్‌డీఓ వృద్ధి ఎల్‌డీఎం హరిబాబు తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ.. ఆర్బిఐ మార్గదర్శకాలకు అనుగుణంగా లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో పొదుపు, బడ్జెట్, భవిష్యత్తు ప్రణాళిక కోసం పొదుపు, సీబీల్ స్కోర్ నిర్వహణ, విద్యార్థులకు విద్యా రుణాలపై వివరణాత్మక వివరణలు, ఉదాహరణలతో వివరించినట్లు తెలిపారు. ఉపాధ్యాయులకు ఆర్థిక జ్ఞానంతో సాధికారత కల్పించడం లక్ష్యంగా ఈ శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సి ఎఫ్ ఎల్ బృంద సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఫ్లెక్సీ చింపిన వారిపై కేసు నమోదు చేయాలి



నవతెలంగాణ-సిద్ధిపేట

లింగారెడ్డిపల్లి 1వ వార్డ్‌లో మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను కొందరు గుర్తు తెలియని దుండగులు చింపారని, వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని బీజేవైఎం రాష్ట్ర నాయకులు తాటికొండ శ్రీనివాస్ పోలీసులను కోరారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. ఫ్లెక్సీ చింపిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆకారం విజయ్, కసనగొట్టు సంతు, తాటికొండ లక్ష్మణ్, పశికంటి నరేష్, నక్కల రాజు, చెందిరెడ్డి భార్గవ్, భూమేష్, నరేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ కొత్త పింఛన్లను మంజూరి చేయండి



నవతెలంగాణ-గజ్వేల్

కొత్తగా ఆసరా, వితంతువు, వికలాంగుల పింఛన్ కోసం అర్జీ పెట్టుకొని ఎదురు చూస్తున్న వారికి వెంటనే పింఛన్ మంజూరు చేయాలని మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ బొగ్గుల చందు డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. గత కొత్త కాలంగా అర్హత ఉన్న పింఛన్ మంజూరు కాక ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారన్నారు.ఇప్పటైనా కొత్త పింఛన్లు మంజూరు చేసి బీద వర్గలకు చేయూత ఇవ్వలని రాష్ట్ర ప్రభుత్వాని డిమాండ్ చేస్తున్నామన్నారు.

రెడ్డి సంఘం అధ్వర్యంలో ఇఫ్తారు విందు



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని ఎర్రవల్లి రెడ్డి సంఘం అధ్యక్షులు నరేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎర్రవల్లి, జగదేవపూర్ మండలం ఇటిక్యాల గ్రామ ముస్లింలకు ఇఫ్తారు విందును సోమవారం రాత్రి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీం, అజీజ్ పాషా, అన్వర్ పాషా, ఇస్మాయిల్ , అలీ, నాయకులు, బిక్షపతి, కనకయ్య, వెంకట్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, చిన్నారెడ్డి, భాస్కర్, నర్సింలు, తదితరులున్నారు.

కమ్యూనిటీ హాల్ మరమ్మతులకు నిధులు మంజూరి

-సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ



నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్

మండల పరిధిలోని చిన్న గుండవెల్లి రెడ్డి కమ్యూనిటీ హాల్ మరమ్మతులకు రూ.10 లక్షల నిధులు మంజూరు చేసి మంగళవారం సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పూజలు హరికృష్ణ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల వారికి ప్రాధాన్యత ఇస్తుందని గ్రామ అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ శాఖ అధ్యక్షులు పద్మా రెడ్డి, మండల శాఖ నాయకులు గరిపల్లి రాములు, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, రెడ్డి కమ్యూనిటీ సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

హుస్నాబాద్ ప్రాంతానికి శాతవాహన యూనివర్సిటీ మంజూరి రావడంతో సోమవారం ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో హుస్నాబాద్ డిగ్రీ కళాశాలలో మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటానికి పాలభిషేకం చేసి విద్యార్థులకు స్వీట్స్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు కూన విశ్వతేజ మాట్లాడుతూ.. హుస్నాబాద్ ప్రాంతంలో గత 50ఏండ్ల నుంచి అభివృద్ధి నోచుకోలేదన్నారు. గడిచిన 15 నెలల ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి పొన్నం ప్రభాకర్ తీసుకు వస్తున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో వివేకానంద డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమూర్తి శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చిన్నవేణి విద్యాసాగర్, నాయకులు రాహుల్, దొబ్బల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

మజీద్‌ల అభివృద్ధికి కృషి చేస్తా

-మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండి కలిమెద్దీన్



నవతెలంగాణ-తొగుట

మైనార్టీల అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండి కల్లి మెద్దీన్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని తుక్కాపూర్ మజీద్‌లో తుర్క కాష సంఘం నాయకులతో సమావేశమై వారి సమస్యలు అడిగి తెలు సుకున్నారు. మజీద్‌కు గెట్, ఫ్యాన్‌లు లేకా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు తెలిపారు. వెంటనే మజీద్‌కు గేటు, 4 ఫ్యాన్‌లను అందజేస్తామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మైనార్టీల అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానన్నారు. అనంతరం మైనార్టీ సంఘం నాయకులు ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అమీర్, బాబా, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

దరిపల్లి చంద్రం ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



నవతెలంగాణ-సిద్ధిపేట

ముస్లిం సోదరులు సుఖ సంతోషాల మధ్య రంజాన్ పండుగను నిర్వహించుకోవాలని కాంగ్రెస్ పార్టీ పీసీసీ సభ్యుడు దరిపల్లి చంద్రం అన్నారు. సిద్ధిపేట పట్టణంలోని పలు మసీదులకు ఇఫ్తార్ విందు నిమిత్తం పండ్లు పంపిణీ చేశారు. పట్టణంలోని డబుల్ బెడ్ రూమ్‌లో వద్ద ముస్లింలతో కలిపి ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వల్లే ముస్లింల అభివృద్ధి జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముస్లింల అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్, మధు, గయాజుద్దీన్, సోహెల్, సాహిల్, నజ్జు, ఫయాజుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బాలో ఖాళీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-ములుగు

కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో రెండు అసిస్టెంట్ కుక్స్ పోస్టులు, నైట్ వాచ్ ఉమెన్ ఖాళీ ఉన్నదని మంగళవారం కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ అరుణ తెలిపారు. పోస్టులకు దరఖాస్తు చేసుకోవలసిన వారు తునికి బొల్లారం కేజీబీవీ పాఠశాలలో ఉదయం 9. 00 నుంచి సాయంత్రం 4:00 గంటల వరకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. విద్యా అర్హత పదో తరగతి పాసై ఉండాలని తెలిపారు. మార్చి 27 వరకు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.

పర్మినెంట్ కోసం ఎదురు చూపులు



- పార్ట్ టైం స్వీపర్ల కష్టాలు
- పదేళ్ళు అధికారంలో ఉన్నా పట్టించుకోని బీఆర్ఎస్ ప్రభుత్వం
- కాంగ్రెస్ ప్రభుత్వమైనా పట్టించుకోవాలని వేడ్కోలు

నవతెలంగాణ-నంగునూరు

ఏళ్ళ తరబడి వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న పార్ట్ టైం స్వీపర్ల పర్మినెంట్ ఆశలు అడియాసలే అవుతున్నాయి. ఉమ్మడి మెదక్ జిల్లాలో దాదాపు 300 వరకు పార్ట్ టైం స్వీపర్లు ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్నారు. సిద్దిపేట జిల్లాలో 165 మంది పీటిఎస్ లు విధులు నిర్వర్తిస్తున్నారు. ఉపాధ్యాయులతో సమానంగా ఉదయం నుంచి పనులు చేస్తున్నప్పటికీ చాలీచాలని జీతాలతో పార్ట్ టైం స్వీపర్ లు అవస్థలు పడుతున్నారు. మొదట యాభై రుపాయాల జీతంతో ప్రారంభమైనట్లు తెలుస్తోంది. సంవత్సరానికి 100 పెంచుతూ వెయ్యి రూపాయల వరకు చేసినట్లు రికార్డులను బట్టి అర్థమవుతోంది. పలుమార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంతో నెలకు పార్ట్ టైం స్వీపర్లకు1500 జీతాన్ని అందజేశారని భాదితులు తెలిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పనులు చేస్తున్నప్పటికీ ఈ జీతంతో ఎలా బ్రతికేదని ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి పలుమార్లు విన్నవించారు. 27 సంవత్సరాల నుంచి విధులు నిర్వర్తించినప్పటికీ పర్మినెంట్ చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ కొంత మంది తనువు చాలించారు. వారికి ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆర్థిక సహాయం అందలేదు. కొత్తగా తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం పర్మినెంట్ చేయకుండా నెల వేతనాన్ని 4 వేలకు పెంచారు.ఇవి కూడా ఏ మాత్రం సరిపోవడం లేదంటూ పలమార్లు మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు. రెండవసారి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం పీటిఎస్ ల నెల జీతం రూ.4000 నుంచి రూ.5200 రూపాయలకు చేశారు. పార్ట్ టైం స్వీపర్లను పర్మినెంట్ చేస్తున్నామని అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారు.దీంతో ఆశలు పెరిగాయి. ఏదో ఒక రోజు పర్మినెంట్ చేస్తారని ఆశతో వేచి చూస్తూ పాఠశాలల్లో పనిచేస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చే వేతనం సరిపడక వారి పిల్లలను ఏదో రకం పనులకు పంపిస్తున్నారు. చాలావరకు వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న పార్ట్ టైం స్వీపర్లు వికలాంగులే ఉన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పాఠశాలల్లో అటెండర్ పనులు సైతం వీరే చేస్తున్నారు. వీరి పిల్లలు చాలావరకు పదో తరగతి లోపే చదివిన వారు ఉన్నారు. ఉన్నత చదువులు చదివించలేక ఇబ్బందులు పడుతున్నామని పార్ట్ టైం స్వీపర్ల డివిజన్ నాయకులు కట్కూరి యాదగిరి, జంగిటి రాములు వెల్లడించారు.భారత్ జోడో యాత్ర ప్రారంభం కానున్న నేపథ్యంలో కాంగ్రెస్ నాయకులకు సైతం వినతి పత్రాలు అందించినట్లు పేర్కొన్నారు.అధికారంలోకి రాగానే మీ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని భాదితులు తెలిపారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం పది హేను నెలలు గడుస్తున్నాయి.ఇప్పటికైనా ఆలోచించి పార్టు టైం స్వీపర్లను పర్మినెంట్ చేయాలని విజ్ఞప్తి చేశారు.

నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన ఆశా కార్యకర్తలు

నవతెలంగాణ-తొగుట

ఆశా కార్యకర్తలు అరెస్టులకు నిరసనగా నల్ల బ్యాడ్జీలతో నిరసన మంగళవారం తెలిపారు. అనంతరం ఆశా కార్యకర్తలు మండల అధ్యక్షుడు రాలు మాట్లాడుతూ.. సోమవారం ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీఐటీయూ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్యశాఖ కమిష నరేట్ వద్ద ధర్నాకు వెళ్తున్న ఆశా కార్యకర్తలను అరెస్ట్ చేయడం సరికాదన్నారు. అందుకు నిరసనగా నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆశా కార్యకర్తలు స్వరూప, శ్వేత, రాజకుల, వినోద, యాదమ్మ, భాగ్యలక్ష్మి, పద్మ, లావణ్య, కవిత తదితరులు పాల్గొన్నారు.



రుణాలను తిరిగి చెల్లించే విధంగా చూడాలి

-మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్

నవతెలంగాణ-సిద్ధిపేట



రుణాలు తీసుకున్న మహిళలు తిరిగి చెల్లించే విధంగా చూడాలని మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ సూచించారు. పురపాలక సంఘం కార్యాలయంలో పట్టణ మహిళ సమాఖ్య సమావేశంలో కమిషనర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రీనిధి ద్వారా తీసుకున్న రుణాల రికవరీ ఎంత వరకు వచ్చిందని అడిగి తెలుసుకు న్నారు. రికవరీ చేయుటలో వెనకబడిన ఎస్-ఎల్ఎఫ్ సభ్యులు త్వరగా రికవరీ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశాలకు తప్పనిసరిగా ఎస్ఎల్ఎఫ్ అధ్యక్షురాలు, కార్యదర్శి, కోశాధికారి, ఆర్పీలు నిర్వహించే సమావేశానికి తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశించారు. మహిళా సంఘంలోని ప్రతి మహిళ కూడా చిరు వ్యాపారంతో మొదలై కోట్లు సంపాదించే మహిళా శక్తిగా ఎదిగి, మహిళా శక్తి ప్రతిభను కనబరచాలన్నారు. పట్టణంలో ప్లాస్టిక్ నిషేధం కొరకై వార్డు స్థాయిలో ఏర్పాటు చేసిన స్టీల్ బ్యాంకులను పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకునేల అవగాహన కల్పించాలన్నారు. ఆర్పీలు మీ మీ వార్డుల్లో పర్యటిస్తూ బహిరంగ ప్రదేశాల్లో వార్డు ప్రజలు చెత్త వేయకుండా అవగాహన కల్పించాలన్నారు. ఎవరైనా చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేస్తే అలాంటి వారిని గుర్తించి మా దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంసి హనుమంత్ రెడ్డి, ఏడిఎంసి సంతోషి , ఆర్వో శ్రీకాంత్ , టీఎంసీ సాయికృష్ణ, సీఈవోలు రమ్య, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా పార్లమెంటు ముట్టడి

నవతెలంగాణ-రాయపోల్



బీజేపీ నియంతృత్వ పాలనకు నిరసనగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంసద్ ఘోరావ్ పార్లమెంట్ ముట్టడి చేయడం జరిగిందని యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు సిందం శశికాంత్ అన్నారు. మంగళవారం బీజేపీ నియంతృత్వ పోకడలకి నిరసనగా జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ భాను చిబ్, ఇంచార్జి కృష్ణా అల్లవారు ఆదేశాల మేరకు తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన"సంసద్ ఘోరావ్ పార్లమెంట్ ముట్టడి" కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా బీజేపీ ప్రభుత్వం నియంతృత్వం పరిపాలనకు వ్యతిరేకంగా, అన్ని రాష్ట్రాల నుంచి యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పార్లమెంటు ముట్టడించడం జరిగిందన్నారు. బీజేపీ నియంతృత్వ పోకడలకి నిరసనగా జాతీయ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన సంసద్ ఘోరావ్ పార్లమెంట్ ముట్టడి కార్యక్రమం విజయవంతం అయిందన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

న్యాయవాదుల సమస్యల పరిష్కరిస్తారానికి కృషి చేస్తా

- బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు ఎం.సంజీవరెడ్డి

నవతెలంగాణ-దుబ్బాక



న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు మరిపెద్ది సంజీవరెడ్డి హామీ ఇచ్చారు. మంగళవారం దుబ్బాకలోని జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో జరిగిన బార్ అసోసియేషన్ ఎన్నికల్లో నూతన అధ్యక్ష, కార్యవర్గాన్ని సీనియర్ న్యాయవాది బీఎస్ బాపూరావు పర్యవేక్షణలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి చిలుకోటి నాగరాజు రెడ్డి తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా మరిపెద్ది సంజీవరెడ్డి, ఉపాధ్యక్షులుగా జోగన్నగారి ప్రతాప్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా చిటుకుల అశోక్, సహాయ కార్యదర్శి మాడుగుల సంతోష్ కుమార్,గ్రంథాలయ కార్యదర్శిగా ముత్యాల భూపతిలను ఎన్నుకోన్నారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు నూతన అధ్యక్ష,కార్యవర్గ సభ్యులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు భాస్కర్ రెడ్డి, బైండ్ల చంద్రం, కాస్తి శ్రీనివాస్, శ్రీరామ్ రామకృష్ణ ప్రభు, బైండ్ల ప్రవీణ్ కుమార్, మహేష్, ఉపేందర్, పలువురున్నారు.

చలివేంద్రం ఏర్పాటుచేయడం అభినందనీయం

-గజ్వేల్ సీఐ సైదా

నవతెలంగాణ-గజ్వేల్‌రూరల్



వేసవిలో దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం ఆభినందయమని గజ్వేల్ సీఐ సైదా అన్నారు. మంగళవారం గజ్వేల్ మండలం ధర్మారెడ్డిపల్లిలో గ్రామానికి చెందిన ప్రగతి యూత్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సీఐ సైదా, జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు దేశబోయిని నర్సింహులుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిత్యం పరిసర గ్రామాల నుంచి వారి దాహార్తిని తీర్చడానికి ఇలాంటి చలి వేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. యువత చెడు అలవాట్లకు పోకుండా గ్రామభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని సూచించారు. అందరూ చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇలాంటి ఎన్నో గ్రామభివృధి కీ ఉపయోగపడే సామాజిక కార్యక్రమాలు చేస్తూ ముందికు సాగుతున్న ప్రగతి యూత్ అసోసియేషన్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రగతి యూత్ అసోసియేషన్ సభ్యులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు

నవతెలంగాణ-గజ్వేల్




ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల గజ్వేల్ హెల్త్ క్లబ్ జంతుశాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో ఈశ్వర సాయి నర్సింగ్ హోమ్ గజ్వేల్ వారి సహకారంతో 200 మంది విద్యార్థులకు హిమోగ్లోబిన్ పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏ. శైలజ, గైనకాలజిస్ట్ విద్యార్థినులను ఉద్దేశించి, మహిళలలో హిమోగ్లోబిన్ ప్రాముఖ్యత, దాని తగ్గుదల వలన కలిగే సమస్యలు, సమతుల ఆహార ప్రాముఖ్యత పాటించవలసిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అనిత అబ్రహం అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ హెల్త్ క్లబ్ కన్వీనర్ శ్రీమతి పి శ్రీలత, ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ శ్రీమతి ఎమ్. ఎమ్. లక్ష్మీ, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ పి జయరాజు, టి ఎస్ కే సి కోఆర్డినేటర్ డాక్టర్ జె. ఉమారాణి, డాక్టర్ మురళీధర్, డాక్టర్ బాలచంద్రం, తదితరులు పాల్గొన్నారు.

నేడు అసెంబ్లీలో మల్లన్న సాగర్ నిర్వాసితుల సమస్యలపై చర్చ

-కట్ మోషన్ అనుమతి తీసుకున్న బీఆర్ఎస్

నవతెలంగాణ-గజ్వేల్

మల్లన్న సాగర్ నిర్వాసితుల సమస్యలపై అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ప్రత్యేక చర్చకు అనుమతి కోసం కట్ మోషన్ అనుమతి తీసుకున్నామని మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రకటించారు. సమావేశంలో చర్చ ప్రతి చర్చ కన్నా నిధుల కేటాయింపు విషయాన్ని అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరితే బాగుంటుందని నిర్వాసితులు విజ్ఞప్తి చేస్తున్నారు. నిర్వాసితుల పక్షాన ఇతర పక్షాలు కూడా చర్చిస్తాయని ఆశిస్తున్నామన్నారు. మల్లన్న సాగర్ నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని నిర్వాసితులు ఇస్తున్న వినతులు బుట్ట దాఖలవుతున్నాయి. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అయినా సమస్యలపై దృష్టి పెడతానని అనుకున్న 15 నెలలు గడుస్తున్న అటువైపు కన్నెత్తి చూడటం లేదు. దీనిపై ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో చూడాలి.



మహనీయుల విగ్రహాలను ఆవిష్కరించండి

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలోని ముట్రాజ్ పల్లిలో నూతనంగా మౌంటెన్‌లో ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మహాత్మ గాంధీ విగ్రహాల ఆవిష్కరణ చేయాలని గ్రామ అంబేద్కర్ సంఘం నాయకులు కోరారు. మంగళవారం మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందించారు. వచ్చేనెల ఏప్రిల్ 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని విగ్రహాల ప్రారంభోత్సవ కార్యక్రమాలు చేపట్టాలని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ కమిషనర్ గోల్కొండ నర్సయ్య కు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు చింతకింది మల్లేశం ఆధ్వర్యంలో విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు నత్తి నరేష్, పెద్దింటి నవీన్, నత్తి శివకుమార్, చింతకింది యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

హుస్సేన్ నగర్ కాలనీ వాసులకు రంజాన్ తోఫాల పంపిణీ

నవతెలంగాణ-నంగునూరు

రంజాన్ పండుగ సంద ర్భంగా మంగళవారం నంగునూరు మధిర గ్రామం హుస్సేన్ నగర్ కాలనీ వాసుల కు రంజాన్ తోఫా (బట్టలు)ను మాజీ ప్రజాప్రతినిధులు పంపిణీ చేశారు. సిద్దిపేటకు చెందిన బీఆర్ఎస్ నాయకులు ఎం.డి లియాఖాత్ సమకూర్చారు. ఈ కార్యక్రమంలో మాజి ఎంపీటీసీల ఫోరమ్ మండల అధ్యక్షులు చౌడుచెర్ల జయపాల్ రెడ్డి, నల్ల పోచమ్మ దేవాలయ కమిటీ చైర్మెన్ కోల మహేందర్ గౌడ్, నాయకులు ఆరె శ్రీనివాస్, హుస్సేన్ నగర్ కాలనీ వాసులు ఇమామ్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థుల ఆత్మీయ వీడ్కోలు సమావేశం

నవతెలంగాణ-కొమురవెల్లి

పోసాన్‌పల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల్లో 7వ తరగతి విద్యార్థులకు 6వ తరగతి విద్యార్థులు మంగళవారం వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల్నే వెంకయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఎపీసీ చైర్మెన్ రాజ్యలక్ష్మి, పాఠశాల శాశ్వత దాత సోమ రమేష్ గుప్త, ఉపాధ్యాయులు మంతపురి రాంకిషన్, మాడుగుల శివరాజం, ముస్త్యాల అశోక్, కోణం చంద్రం, గజవెల్లి శ్రీనివాస్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుంటుంబాలకు ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-మర్కుక్



మండలంలోని పాములపర్తి గ్రామానికి చెందిన కుమ్మరి బాలనర్సయ్య(45) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మంగళవారం బీఆర్ఎస్ బీసీ సెల్ మర్కుక్ మండలాధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట చెక్కల నర్సింలు, కుమ్మరి పోచయ్య, కొట్టాల మహేష్ , తదితరులున్నారు.



మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన పెద్దబోయిన ఎల్లం, కొడుకు, కూతురు, ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయలైయ్యి ఆర్వీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మంగళవారం పాములపర్తి గ్రామస్థులు వైద్యం ఖర్చుల కోసం ఆర్థిక సాయం చేశారు. దాతలు ఎవరైన ముందుకు 9949566521 గూగుల్ పే,ఫోన్ పే చేయగలరని కోరారు.

ఇందిరమ్మ ఇండ్లపై ఆశలు నెరవేరెనా..!

- ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు
- గ్రత ప్రభుత్వంలో మంజూరు పత్రాలు

నవతెలంగాణ-గజ్వేల్

పేదలు ఇందిరమ్మ ఇండ్లపై ఎన్నో ఆశలు పెట్టుకున్నప్పటికీ కేవలం సర్వేలతో తృప్తిపరిచారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం నిధులు మంజూరు చేయలేదు. ముగ్గులు వెయ్యలేదు. కొన్నిచోట్ల వేసిన పునాది తీయలేదు. ప్రభుత్వం రూ.5 లక్షల మంజూరు చేయలేకపోయింది. సిద్దిపేట జిల్లాలో ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు ప్రభుత్వం మంజూరు చేయగా హుస్నాబాద్ నియోజకవర్గానికి మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రాతినిధ్యం వహిస్తున్న నేపథ్యంలో ఆ నియోజకవర్గానికి ఎక్కువ సంఖ్యలో ఇండ్లు మంజూరైనట్లు తెలుస్తుంది. మిగతా నియోజకవర్గాలకు మాత్రం ప్రభుత్వం ప్రకటించిన మాదిరిగానే మంజూరు చేశారు. ఇటీవల అధికారులు, అధికార పార్టీ ఇందిరమ్మ కమిటీల ద్వారా పేదలను గుర్తించినందుకు సర్వే నిర్వహించారు. సర్వేను పూర్తి చేసి ప్రభుత్వానికి నివేదిక అందించారు. ఇప్పటివరకు నయా పైసా మంజూరు కాకపోవడం వల్ల ఇందిరమ్మ ఇల్లు ముందుకు వెళ్లడం లేదు. ప్రజా పాలనలో సిద్దిపేట జిల్లాలో 2 లక్షల 40 వేల 345 మంది దరఖాస్తు ఇందిరమ్మ ఇండ్ల కోసం చేసుకున్నారు. కానీ ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇండ్లకు అనుమతి ఇచ్చింది. ఇవి ఏ మూలకు సరిపోవని స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రభుత్వం దృష్టికి ఇప్పటికే తీసుకుపోయారు. స్థలాలు ఉన్నవారికి మొదటగా ప్రాధాన్యత ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఆ తర్వాత స్థలం లేని వారికి పరిశీలన చేసి డబ్బులు మంజూరు చేస్తామని ప్రకటించింది. ఇందులో ఏ ఒక్కటి కూడా ముందుకు సాగలేదు. గత ప్రభుత్వంలో గృహలక్ష్మి పథకం కింద లబ్ధిదారులు ఎంపిక చేసి వారికి మంజూరు పత్రాలను అందించారు. జిల్లావ్యాప్తంగా 51,685 దరఖాస్తు చేసుకోగా30,443 లబ్ధిదారులుగా గుర్తించి ప్రభుత్వం మంజూరు పత్రాలు అందించింది. ఎన్నో ఏండ్ల కలను నెరవేర్చుకునేందుకు పేదలు ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం అదిగో.. ఇదిగో అన్నట్టు ముందుకు సాగదీస్తుంది. గత ప్రభుత్వంలో ఒక గజ్వేల్ పట్టణంలోనే ఇల్లు, స్థలాలు లేని వారు 7500 మంది పేదలు దరఖాస్తు చేసుకున్నారు. దాదాపు గజ్వేల్ పట్టణ కేంద్రంలో అద్దెకుంటున్న 18,670 కుటుంబాలు ఉన్నట్టు సమాచారం. ఇటీవల కొందరికి ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ మంజూరు చేసి పంపింది. మరికొంత భాగంలో మల్లన్న సాగర్ నిర్వాసితులు ఉండడం వల్ల మిగతా లబ్దిదారులు వెళ్లలేకపోతున్నారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం పేదలు ఎదురుచూస్తున్నారు.

